ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 మహబూబాబాద్
మంగళవారం 29, ఆగస్టు 2017



గిరిజనులను మోసం చేస్తే.. ఎంపీ, ఎమ్మెల్యేలను దేవుడు సైతం క్షమించడు


గిరిజనవర్సిటీని తరలించొద్దని మానుకోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజన మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారావు

- కార్యకర్తలపై పోలీసుల వేధింపులు మానుకోవాలి
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్తినేని ధర్మారావు

వివరాలు మెయిన్‌లో...

ఆశావహులకు.. అవకాశమెక్కడ..?!



ఇంకా ఎన్నికలకు చాలా సమయం ఉన్నా..గులాబీ అధినేత కేసీఆర్ ప్రకటనలతో ఇప్పటి నుంచే వేడి రాజుకుంటోంది. సిట్టింగ్‌లను కదపమని ప్రకటన చేయడంతో ఎక్కడన్న ఛాన్స్ దొరకపోతదా..?!అని కాచుకు కూర్చున్న వారు ఇప్పుడు అయోమయంలో పడ్డారు. ముఖ్యంగా జిల్లాలో పూర్తిస్థాయి నియోజకవర్గాలుగా ఉన్న మానుకోట, డోర్నకల్ స్థానాల టికెట్లను దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతున్న వారు ఇప్పుడు డైలమాలో పడ్డారు. ఇందులో మాజీ ఎమ్మెల్యేలు,గతంలో పోటీ చేసి ఓడిన వారు.. ప్రభుత్వ యంత్రాంగంలో కొనసాగుతున్న వారు ఉన్నారు. ఆశావహులను ముఖ్యమంత్రి ప్రకటన కలవరపాటుకు గురి చేస్తోంది. ఆశావహులకు ఎలాంటి అవకాశాలిస్తారు..వారిని ఎలా అధిష్ఠానం సంతృప్తి పరుస్తుందన్న చర్చ జిల్లాలో జోరుగా జరుగుతోంది.

- ఆంధ్రజ్యోతి,మహబూబాబాద్





2

- సిట్టింగ్‌లకే సీట్లన్న గులాబి అధినేత ప్రకటనపై నాయకుల్లో అయోమయం
- మానుకోట, డోర్నకల్‌పై ఉత్కంఠ
- మిగతా మూడు నియోజకవర్గాల్లోనూ రాజకీయ చర్చ
- అప్పుడే మొదలైన ఎన్నికల వేడి

దంతాలపల్లి అంగన్‌వాడి కేంద్రంలో దారుణం

- వేడి పాలలో పడిన బాలుడు
- 45 శాతం కాలిన శరీరం
- సిబ్బంది నిర్లక్ష్యమే కారణం
- ఎంజీఎం ఎమర్జెన్సీ వార్డులో చికిత్స..
- బాధ్యులైన టీచర్, ఆయాలను విధుల నుంచి తొలగింపునకు ఉత్తర్వులు
- బాలుడి చికిత్సకు అయ్యే ఖర్చు భరిస్తాం: మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ విజయేంద్రబోయి



7


తీవ్రంగా గాయపడి విలపిస్తున్న ప్రణీత్ తేజ్

పథకాల అమలులో... అధికారులు విఫలం



- డబుల్ బెడ్రూంకు అధికారుల మూలంగా ఇబ్బందులు
- ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందడంలేదు..
- కలెక్టర్ సహకారం కూడా లభించడం లేదు..
- తొర్రూరు సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి అసహనం

3

కలెక్టర్ కాంప్లెక్స్ నిర్మాణానికి.. గ్రీన్ సిగ్నల్

2

- పరిహారానికి సరే అన్న సాలర్ తండా వాసులు
- ఎట్టకేలకు ల్యాండ్ సర్వే షురూ

టీడీపీ సంబరాలు

వివరాలు 4లో..

వసతులను పరిశీలిస్తూ.. ప్రగతిపై ఆరా తీస్తూ..

- కేయూలో న్యాక్ బృందం తొలిరోజు పర్యటన
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన విభాగాల అధిపతులు
- విద్యా ప్రమాణాలను తెలుసుకున్న ప్రతినిధులు
- బృందానికి ఘన స్వాగతం పలికిన వీసీ సాయన్న
- నేడు, రేపు కొనసాగనున్న పర్యటన

8


కేయూలో పర్యటిస్తున్న న్యాక్ బృందం →

ఆశావహులకు అవకాశమెక్కడ..?!

సిట్టింగ్‌లకే సీట్ల ప్రకటనపై అయోమయం

మానుకోట, డోర్నకల్‌పై ఉత్కంఠ

మిగతా మూడు నియోజకవర్గాల్లోనూ చర్చ

ఆంధ్రజ్యోతి,మహబూబాబాద్ : ఎన్నికల వేడి రాజుకోంటోంది. ప్రతి పక్షాల కంటే ముందే సిట్టింగ్‌లందరికి సీట్లిస్తానని.. గెలిపించుకోస్తానని గులాబీ దళపతి, ముఖ్యమంత్రి కేసీఆర్ తాజా ప్రకటన టీఆర్ఎస్‌లోనే కాదు అన్ని రాజకీయ పార్టీల్లోనూ ఎన్నికల చర్చకు తెరలేపింది. భూసర్వే పేరిట రైతు సంఘాల ఏర్పాటు, నామినేటెడ్ తరహాలో చేయాలనే నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసింది. మరోపక్క రానున్న ఎన్నికల్లో తమ భవితవ్యం తేల్చుకోవాలని అధికార పార్టీలో వెయిటింగ్ లిస్టులో ఉన్న ఆశావహులను ఉత్కంఠతకు గురిచేస్తోంది. రెండు పూర్తిస్థాయి అసెంబ్లీ నియోజకవర్గాలు, మూడు పాక్షిక నియోజకవర్గాల పరిధితో ఆవిర్భవించిన మహబూబాబాద్ జిల్లాలో రాను న్న ఎన్నికలు ఎవరిని అందలమెక్కిస్తాయి..?, ఇంకెవరి ఆశలపై నీళ్లు చల్లుతాయి..? అనేది ప్రస్తుతం రాజకీయ వేడి రాజుకునేలా చేస్తోంది. పార్లమెంట్ అభ్యర్థి విషయాన్ని పక్కన పెడితే పూర్తిస్థాయి అసెంబ్లీ నియోజకవర్గాలుగా ఉన్న మానుకోట, డోర్నకల్‌ల నుంచి వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ టికెట్ ఎవరికిస్తుంది.? సిట్టింగ్‌లకే ఖరారైతే ఆయా నియోజకవర్గాలపై దృష్టిసారిస్తున్న ఆశావహుల పరిస్థితేమిటీ..? వారిని అధిష్ఠానం ఎలా సంతృప్తి పరుస్తుంది.? ఆయా నేతల, రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ద్వితీయ శ్రేణి నాయకులైతే తమ మధ్య ఉన్న సాన్నిహిత్యంతో విషయాన్ని తేల్చాలంటూ ఆశావహుల్నే అడుగుతున్నారని సమాచారం.



మాజీ ఎమ్మెల్యేలిద్దరూ...

జిల్లాలో టీఆర్ఎస్ పార్టీని నమ్ముకుని రానున్న ఎన్నికలపై టికెట్ ఆశలు పెంచుకున్న వారిలో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. డోర్నకల్‌లో గత ఎన్నికలకు ముందు టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సత్యవతిరాథోడ్ గులాబీ కండువా కప్పుకుని టీఆర్ఎస్ టికెట్‌పై పోటీచేసి అనూహ్య పరిణామాల్లో ఓటమి చవిచూశారు. అయినా పార్టీనే నమ్ముకుని టీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారు. ఎన్నికల తర్వాత అక్కడ నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ కూడ తర్వాత క్రమంలో అధికార పార్టీలో చేరిపోయి సిట్టింగ్ సీట్లో ఉన్నారు. దీంతో సత్యవతి రాథోడ్‌కు వచ్చే ఎన్నికల్లో ఎక్కడ టికెట్ ఇస్తారన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇక మహబూబాబాద్‌లో టీఆర్ఎస్ ప్రాతినిధ్య సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఉండగా ఇక్కడ నుంచి కాంగ్రెస్ తరుపున గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన రెడ్యానాయక్ కుమార్తె మాలోతు కవిత ఆపై తండ్రితో కలిసి గులాబీ కండువా కప్పుకుని సీటు కోసం వేయిటింగ్‌లో ఉన్నారు. ఆమెకు ఎక్కడ స్థానం కల్పిస్తారో వేచి చూడాల్సి ఉంది.

అదే బాటలో వీరిద్దరూ..

వచ్చే ఎన్నికల పోటీ బాటలో మరో ఇద్దరు ముఖ్యుల పేర్లు కూడ తాజాగా తెరపైకి వస్తున్నాయి. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తేజావత్ రాంచంద్రునాయక్ ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉందని జిల్లా రా జకీయ వ ర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కురవి మండలం సీరో లు శివారు కలెక్టర్ తండాకు చెందిన తేజావత్ రాంచంద్రునాయక్ ఒరిస్సా ప్రభుత్వ ఉన్నత శాఖలో సుదీర్ఘ కాలం పనిచేసి ఢిల్లీలో డిఫెన్స్ సెక్రటరిగా కొనసాగారు. ప్రిన్సిపల్ సెక్రటరి ఆఫ్ ఒరిస్సాలో పనిచేస్తూ రిటైరై 2014న కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరి పొలిట్ బ్యూరో సభ్యుడయ్యారు. గత ఎన్నికల్లో తొలుత మహబూబాబాద్ ఎంపీ సీటు ఆయనకే ఖరారు కాగా చివరి నిమిషంలో పక్కకు తప్పుకున్నారు. ఆయనకు తోడు గత ఎన్నికల్లో మ హబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ తరుపున పోటీ చేసి ఓటమి చవి చూ సిన రిటైర్డ్ ఎక్సైజ్ ఉన్నతాధికారి బానోత్ మో హన్‌లాల్ ఆ తర్వాత అధికార పార్టీలో చేరి రానున్న ఎన్నికల్లో పోటీకి టికెట్ కోసం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్ తండాకు చెందిన బానోతు మోహన్‌లాల్ ఎక్సైజ్ శాఖలో ఉన్నత పదవులు నిర్వర్తించి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారిగా 2013లో వీఆర్ఎస్ తీసుకుని చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గత ఎన్నికల్లో మానుకోట ఎంపీగా పోటీ చేసి ఓడాక టీఆర్ఎస్‌లో చేరారు.

పాక్షిక నియోజకవర్గాల్లో...

మహబూబాబాద్ జిల్లా పరిధిలో రెండు (తొర్రూరు, పెద్దవంగర) మండలాలు ఉన్న పాలకుర్తి నియోజకవర్గ ప్రాతినిధ్య ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచి ప్రస్తుతం అధికార పార్టీలో సిట్టింగ్‌గా కొనసాగుతున్నారు. ఇక్కడ నుంచి టీఆర్ఎస్ తరుపున పోటీ చేసి ఓడిన డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్ రావు కూడ అధికార పార్టీలోనే ఉన్నారు. మరో రెండు(బయ్యారం, గార్ల) మండలాల ప్రాతినిధ్య ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరి సిట్టింగ్‌గా కొనసాగుతున్నారు. ఇక్కడ నుంచి టీఆర్ఎస్ తరుపున పోటీ చేసి ఓడిన ఊకె అబ్బయ్య కూడ అధికార పార్టీలోనే ఉన్నారు. ఇంకో రెండు (కొత్తగూడ, గంగారం) ప్రాతినిధ్య ములుగు టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన చందూలాల్ ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారు. వెరసి ఈ మూడు నియోజకవర్గాల్లోను సిట్టింగ్ సీటు పలు చర్చలకు దారితీస్తోంది.

కలెక్టర్ కాంప్లెక్ నిర్మాణానికి.. గ్రీన్ సిగ్నల్

పరిహారానికి సరే అన్న సాలర్ తండా వాసులు

ఎట్టకేలకు ల్యాండ్ సర్వే షూరూ

మహబూబాబాద్‌టౌన్ : జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎట్టకేలకు సోమవారం సర్వే పనులు ప్రారంభమయ్యాయి. అనేక నెలల నుంచి సాతార్‌తండా గిరిజన రైతులు ఆందోళనలు, అడ్డుకోవడం సంఘటనలతో కలెక్టర్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వాయిదా పడుతూ వస్తోంది. రైతులతో చర్యలు సఫలం కావడంతో ఎట్టకేలకు సర్వే పనులు ప్రారంభమయ్యాయి. దీంతో కలెక్టర్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ పడింది. కాగా సర్వే అయ్యాక ఎవరిది ఎంత భూమి తేలుతుంది ఎంత పరిహారం అనేది మాట్లాడుతామని తొలుత సర్వే కానివ్వండి అని అధికారులు తమతో చెప్పారని సాలార్‌తండా రైతులు చెబుతున్నారు. పూర్తి స్థాయిలో పరిహారం అందించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. సాలార్‌తండా వద్ద 32ఎకరాల 11 గుంటల అసైన్డ్ భూమిని ప్రభుత్వం కేటాయించిన విషయం విదితమే. సుమారు రూ.33కోట్లతో చేపట్టే కాంప్లెక్స్ నిర్మాణ పనులను కేఎంవీ కన్‌స్ట్రక్షన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ టెండర్లు దక్కించుకున్న విషయం తెలిసిందే.

ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

తొర్రూరు గ్రీవెన్స్‌లో కలెక్టర్ ప్రీతిమీనా

తొర్రూరు : వివిధ సమస్యలపై ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ ప్రీతిమీనా కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి సంబందించిన సమస్యలతో పాటు పింఛన్‌దారుల సమస్యలు ఎక్కువగా దృష్టికి రావడం జరుగుతోందని అన్నారు. పంచాయతీరాజ్, విద్యశాఖ, విద్యుత్‌శాఖ, ఐసీడీఎస్ శాఖలకు సంబంధించిన సమస్యలు స్వీకరించిన వెంటనే ఆయాశాఖల అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. పరిష్కరించాలని సూచించారు.



తొర్రూరులో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రీతిమీనా

రోడ్ల వెంట చెత్తపై ఆగ్రహం..

తొర్రూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సేకరించిన చెత్తా, వ్యర్థ పదార్థాలను రోడ్ల వెంట పోస్తున్నారని స్పోర్ట్స్ అసోసియేషన్ తొర్రూరు నాయకులు తీగల కృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ డంపింగ్ యార్డుకు స్థలం ఉన్నప్పటికి చెత్త అక్కడికి ఎందుకు తరలించడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈవోపీఆర్‌డీ రంగాచారిని పిలిచి వెంటనే సమస్య పరిష్కారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తంగా 148 దరఖాస్తులను స్వీకరించారు.

ప్రజావాణికి బారులు తీరిన ప్రజలు

తమ సమస్యలను తెలుపడానికి వివిధ గ్రామాలతో పాటు ఇతర మండలాల నుంచి భారీగా ప్రజలు తరలిరావడంతో పోలీసుల సమక్షంలో క్యూ పద్ధతిలో ఫిర్యాదుదారులను లోనికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో జేసీ దామోదర్‌రెడ్డి, జిల్లా ఫారెస్టు అధికారి కృష్ణాగౌడ్, జేడీఏ చత్రునాయక్, ఆర్‌డీవో కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి గౌస్ హైదర్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి సూర్యనారాయణ, డీఈవో నాగేశ్వర్, డీఎస్‌వో లక్ష్మణ్, మైనార్టీ కార్పోరేషన్ ఈడీ శ్రీనివాసరావు, మత్స్యశాఖ జిల్లా అధికారి అంజనేయ స్వామి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రాజు, ఐసీడీఎస్ పీడీ స్వర్ణలత లెనినా, ఈజీఎస్ పీడీ గణేష్, తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు అందించడానికి బారులు తీరిన ప్రజలు

మొక్కలను విరివిగా పెంచాలి

- కలెక్టర్ ప్రీతిమీనా

తొర్రూరు : రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పథకంలో భాగంగా రైతులు, ప్రజలకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తున్నందున మొక్కలను నాటడంతో పాటు విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలో రైతు శామకూరి ఐలయ్య వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్టంప్స్ (టేకు మొక్కల వేర్లు)ను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో రైతుల వ్యవసాయ గట్ల వద్ద నాటుకోవడానికి స్టంప్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. టేకు మొక్కలను విరివిగా పెంచి ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. అన్ని మండలాల్లో నిర్ధేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. మొక్కల వలన కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు తెల్లరేషన్ కార్డు కలిగిన పేద మహిళలకు చీరెలను అందించనుండడంతో తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో పంపిణీ చేసే మండలాలకు సంబంధించిన చీరెలను భద్రపర్చడానికి పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ గోదామ్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి, ఆర్‌డీవో కృష్ణవేణి, డీఎస్‌వో లక్ష్మణ్, జేడీఏ చత్రునాయక్, జిల్లా ఫారెస్టు ఆఫీసర్ కృష్ణగౌడ్, ఏడీఏ గౌస్ హైదర్, ఎంపీపీ కర్నె సోమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో అధికారులు విఫలం

తొర్రూరు సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి అసహనం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు : సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తొర్రూరు, పెద్దవంగర మండలాల అభివృద్ధిపై కలెక్టర్ ప్రీతిమీనా ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత డబుల్ బెడ్‌రూం గృహాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మండలాల పరిధిలో డబుల్ బెడ్‌రూం గృహాలు పునాది దశకు చేరుకున్న పరిస్థితి లేకపోవడంతో అధికారుల తీరుపట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మొదటి విడతలో తొర్రూరు 112, మండల పరిధిలో నాంచారి మడూరు 50, కంఠాయపాలెం 21, పెద్దవంగర మండల కేంద్రంలో 50, మండల పరిధిలో చిన్నవంగర 30, అవుతాపురం 40, ఉప్పరగూడెం 20, పోచంపల్లి 30, కొరిపెల్లి 50, గంట్లకుంట 10తో పాటు రెండవ విడతలో తొర్రూరు మండలానికి 155, పెద్దవంగరకు 135 గృహాలు మంజూరైన పనులు ముందుకు సాగడం లేదన్నారు. చాలా చోట్ల కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, కొన్ని చోట్ల అగ్రిమెంట్లు కాకపోవడం ఇసుక కొరత మూలంగా పనులు ముందుకు కదలడం లేదన్నారు. ప్రభుత్వం పేదలకు గృహాలు అందించాలని సంకల్పించినప్పటికి అధికారుల పనితీరు మూలంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. పనులు ప్రారంభం కానిచోట తక్షణం మొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఎస్సీ కార్పోరేషన్ రుణాల జాడేది

తొర్రూరు, పెద్దవంగర మండలాల పరిధిలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు అందడం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తన నియోజకవర్గ పరిధిలో మిగత మూడు మండలాల్లో ఇప్పటికే రెండుసార్లు సబ్సీడి రుణాలను అందించడం జరిగిందన్నారు. ఎస్సీ కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగానే రుణాలు అందడం లేదని అన్నారు. కలెక్టర్ సహకారం కూడా లేదంటూ అసహనానికి లోనయ్యారు.

ఈజీఎస్ అధికారుల పనితీరుపై ఆగ్రహం

గ్రామాల్లో ఈజీఎస్ పథకం ద్వారా పాఠశాలల్లో వంటగదుల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికి గ్రామపంచాయతీల నుంచి తీర్మాణాలను అందించిన ఏపీవో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడంతో ఈజీఎస్ ఏపీవో భీమ్లా నాయక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం మండలం నుంచి పంపించాలని కలెక్టర్‌ను కోరారు. గ్రామాల్లో శ్మశాన వాటికల నిర్మాణానికి రెవెన్యూ అధికారులు స్థలాలను గుర్తించాలని కోరారు. ఇప్పటికే గుర్తించిన చోట ఈజీఎస్ నిధుల ద్వారా ప్రహరిగోడల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు రైతులకు అందుబాటులో ఉండి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. తనకు అధికారులంటే కోపం లేదని పనులు కాకపోవడం మూలంగానే ప్రశ్నించాల్సి వస్తుందని ఎర్రబెల్లి తెలిపారు. ప్రతీ నెలకు ఒకసారి కలెక్టర్ ఆధ్వర్యంలో తొర్రూరులో సమావేశం నిర్వహించాలని కోరారు.

కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా అధికారులు పని చేయాలన్నారు. జిల్లాల విభజన తరువాత ప్రగతిలో ప్రతీశాఖలో మహబూబాబాద్ చివరి స్థానంలో ఉండేదని, అధికారులు కొంత పనితీరు మెరుగు పర్చుకోవడంతో 15వ స్థానానికి చేరుకుందని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ పథకాల అమలు కోసం ముందుకు సాగాలని కోరారు.

సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి, ఈజీఎస్ పీడీ గణేష్, తొర్రూరు ఆర్‌డీవో కృష్ణవేణి, ఎంపీపీ కర్నె సోమయ్య, జడ్పీటీసీ కమలాకర్, ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, కొడకండ్ల ఎంపీపీ బానోతు జ్యోతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

1.04 లక్షల స్వాధీనం .. ఆరుగురిపై కేసు నమోదు

డోర్నకల్: మండల కేంద్రంలోని ముల్కలపల్లి గ్రామ శివారు టేకు తోటలో పేకాట ఆడుతున్న స్థావరంపై డోర్నకల్ సీఐ రాజయ్య నేతృత్వంలో ఆదివారం రాత్రి పోలీసులు దాడులు చేసి రూ. 1.04 లక్షల నగదును స్వాధీనం చేసుకుని సోమవారం ఆరుగురిపై కేసు నమోదు చేశారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మం జిల్లాకు చెందిన సామ్రాజ్య, రాము, శ్రీను, మాణిక్యం, బాబు, లక్ష్మిపతిలు ముల్కలపల్లి గ్రామ శివారుటేకు తోటలో పేకాట ఆడుతుండగా పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1.04 లక్షల స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అర్పనపల్లిలో రేషన్ బియ్యం పట్టివేత

కేసముద్రం : మండలంలోని అర్పనపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన 10క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి పట్టుకున్నట్లు డీఎస్పీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బోగ అనీల్ ఇంట్లో ఆరు క్వింటాళ్లు, గంధసిరి సంతోష్ ఇంట్లో నాలుగు క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు బియ్యాన్ని స్వాధీనపర్చుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వివరించారు.

దోపిడీ కేసులో ఒకరి అరెస్ట్

- రూ.లక్ష సొత్తు స్వాధీనం
- నిందితుడిపై రౌడీషీట్ ఓపెన్
- డీఎస్పీ రాజమహేంద్రనాయక్



నిందితుడి అరెస్ట్‌తో పాటు స్వాధీనం చేసుకున్న గొలుసును చూపుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

కేసముద్రం : మండలం కేంద్రం పెనుగొండ గ్రామంలో ఇటీవలె రెండు ఇళ్లపై దాడి చేసి బంగారు గొలుసు చోరీ చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన లాకా నరేందర్‌ను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ డీఎస్పీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ పెనుగొండకు చెందిన లాకా నరేందర్ సుతారి మేస్త్రీగా పనిచేస్తూ తన కూలీ డబ్బులను జల్సాల కోసం ఉపయోగిస్తుంటాడు. తన జల్సాల కోసం డబ్బులు సరిపోక దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఈనెల 6న రాత్రి గ్రామంలో కిరాణా షాపు నడిపే గంధసిరి విజయ ఇంటి వెనుక నుంచి ఇంట్లోకి దూరి ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసుతోపాటు మొబైల్ ఫోన్‌ను ఎత్తుకెళుతుండగా కుటుంబ సభ్యులు లేచి అరిచారు. దీంతో వారిని బెదిరించి పారిపోయాడు. ఈ క్రమంలో తన జేబులో నుంచి బంగారు గొలుసు అదే ఇంటి ఆవరణలో పడిపోయింది. అనంతరం ఊరి చివరన ఉన్న కన్మంతగిరి సరోజన ఇంట్లోకి వెళ్లి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొవడానికి ప్రయత్నించాడు. ఆమె ప్రతిఘటించి అరవడంతో ఆమెను కొట్టి గాయపర్చి పరారయ్యాడు. బాధితురాలు గంధసిరి విజయ ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టి సోమవారం పెనుగొండ నుంచి మహబూబాబాద్‌కు వెళుతున్న నిందితుడు లాకా నరేందర్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో బాధితులను గాయపర్చడంతో దోపిడీ కేసును నమోదుతోపాటు నిందితునిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. కేసును త్వరితగతిన చేధించిన ఎస్సై శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ ఎంఎల్ఎం.లింగయ్య, ఎస్సై పోల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్సై వెంకటాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌తో ప్రాణాలు పోగొట్టుకోవద్దు

ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

జిల్లాలో పట్టుబడిన 100మంది వాహనదారులకు కౌన్సిలింగ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : వాహనదారులు మద్యం సేవించి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని డ్రంక్‌అండ్‌డ్రైవ్ పట్టుబడిన నిందితులకు ఎస్పీ కోటిరెడ్డి సూచించారు. మంగళవారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొజెక్టర్ ద్వారా సదరు బాధితులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా లోని 18 పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన సుమారు 100 మందిని పిలిచి సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా కలిగే అనర్థాలను వీడియో, ఫోటోల ద్వారా ప్రదర్శించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారు ఒకసారి తమ కుటుంబాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. ఒకరు చేసే తప్పు వల్ల చాలా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. గత నెలలో డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో జైలు శిక్షపడ్డవారి గురించి వివరించారు. ప్రతీ సంవత్సరం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగిన ప్రాణ నష్టం వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ రాజమహేంద్రనాయక్, ఎస్బీ సీఐ శ్రీనివాసరాజు, టౌన్ సీఐ జబ్బార్, డీసీఆర్బీ ఎస్సై యాసిన్, ఎస్సైలు తిరుపతి, కమలాకర్ పాల్గొన్నారు.



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి, హాజరైన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులు

వ్యవసాయ యంత్రాలకు రూ.4.43 కోట్లు కేటాయింపు

ఏడీఏ లక్ష్మీనారాయణ

మహబూబాబాద్ అగ్రికల్చర్ : మహబూబాబాద్ డివిజన్ పరిధిలో 2017-18 సంవత్సరానికి గాను నార్మల్ స్టేట్ పథకంలో వ్యవసాయ యంత్రాలకు రూ.443 లక్షలు ప్రభుత్వం కేటాయింపు జరిపినట్లు మహబూబాబాద్ ఏడీఏ లక్ష్మీనారాయణ తెలిపారు. మహబూబాబాద్ ఏడీఏ కార్యాలయంలో సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మహబూబాబాద్, కేసముద్రం, నెల్లికుదురు, గూడూరు, గార్ల, బయ్యారం, కొత్తగూడ, గంగారం మండలాల రైతులకు వరికోసం 76 ట్రాక్టర్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. చిన్న ట్రాక్టర్లు 3, హార్వేస్టర్ 01, ట్రాక్టర్లతో నడిచే పనిముట్లు 30, వరినాట్లు వేసే యంత్రం 01, స్ప్రేయర్లు 70, రోటవేటర్, వీడర్స్ 96, పవర్ టిల్లర్‌లు 05, తాటిపత్రిలు 3207, సోలార్‌కంచె 13 కేటాయించడం జరిగిందని తెలిపారు. బడ్జెట్ విడుదల తర్వాత మండల కమిటీ ధృవీకరించిన తర్వాత ప్రభుత్వం మంజూరి ఉత్తర్వులు జారీ చేస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీలోగా ఆయా మండలాల రైతులు మండల వ్యవసాయాధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మట్టెవాడ నుంచి మానుకోటకు రవాణా

గూడూరు రూరల్ : మండలంలోని బొద్దుగొండ శివారుల్లో సోమవారం డీసీఎం వ్యానులో అక్రమంగా 80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీస్, రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మట్టెవాడ నుంచి మహబూబాబాద్‌కు ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్లు తెలిసింది. బియ్యాన్ని పట్టుకున్న విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. పూర్తి వివరాలను మంగళవారం వెల్లడిస్తామని సీఐ రమేష్‌నాయక్ తెలిపారు.

'సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి'

మహబూబాబాద్ టౌన్: గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాంబాబు సూచించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో 170 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై గ్రీవెన్స్‌కు వస్తారని వాటిని వెంటనే పరిష్కరించి నమ్మకం పెంచాలన్నారు. పరిష్కారానికి అనుకూలంగా లేని సమస్యలు ఉంటే 15 రోజుల్లో ఫిర్యాదు దారుడికి కారణాలను వివరించాలన్నారు. డోర్నకల్ గ్రీవెన్స్‌లో 5, గూడూరులో 2, దంతాలపల్లిలో 3, కేసముద్రంలో 3 ఫిర్యాదులు అందాయి. తొర్రూరులో నిర్వహించిన గ్రీవెన్స్‌కు కలెక్టర్ ప్రీతిమీనా హాజరయ్యారు.

2019లో తెలంగాణలో టీడీపీ విజయకేతనం

● పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌చందర్ ● నంద్యాల గెలుపుతో బాణసంచా పేల్చి స్వీట్ల పంపిణీ



జిల్లా కేంద్రంలో స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌చందర్ తదితరులు

మహబూబాబాద్ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో గెలిచిన విధంగానే 2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ గెలుపు బావుట ఎగురవేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చుక్కల ఉదయ్‌చందర్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో మానుకోట నెహ్రూ సెంటర్‌లో సోమవారం ఆపార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడి పరిపాలన తీరుకు నంద్యాల ఉప ఎన్నిక రెఫరెండమన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి మల్లయ్య, గంట సంజీవరెడ్డి, బండి శ్రీను, మార్నేని రఘు, శ్రీనివాస్‌రెడ్డి, భోజ్యానాయక్, ఆంగోతు కిషన్‌నాయక్, దిడుగు సుబ్బారావు, కట్ల వెంకన్న, బి.వెంకటేశ్వర్లు, ఎమ్డీ. ఇమాం, చుక్కల గోపి, రాంమోహన్‌రెడ్డి, పిట్టల రాము, వెంకన్న పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు అండగా...

మహబూబాబాద్ రూరల్ : తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలకు అండగా ఉంటుందని చెప్పడానికి నంద్యాలలో జరిగిన ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని టీడీపీ జిల్లా కార్యదర్శి భూక్య సునిత అన్నారు. నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపును పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలో సోమవారం బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు, కార్యదర్శి సూతా రపు వెంకటనారాయణ, కొత్త రాంరెడ్డి, రాంమ్మూర్తి, రాములు, వెంకటేష్, బగ్గానాయక్, ఎడ్ల శ్రీను, ఎల్లయ్య, శ్రీనివాస్, సుమన్, మహేష్, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : నంద్యాల ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చారు. ప్రజలు చంద్రబాబు నాయుడి నాయకత్వానికే మద్దతు పలికారన్నారు. కార్యక్రమంలో బండారు దయాకర్, రావుల మురళి, ముదిగిరి సాంబయ్య, ఎస్‌కే.జానీ, పొలెపాక నాగరాజు, సుందర్ వెంకన్న, తాజొద్దిన్, ఎల్లగౌడ్, శ్రీను, కందాల కృష్ణమూర్తి, సత్యనారాయణ, జె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం టీడీపీ కార్యకర్తలు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బానోతు బోజ్యానాయక్ మాట్లాడుతూ టీడీపీ నీతి వంతమమైన పాలనకే ప్రజలు పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో గొట్టిముక్కుల ఆదిరెడ్డి, పులి రామచంద్రు, వెంకట్‌రెడ్డి, వరిపెల్లి ఉప్పలయ్య, యాసం వెంకటేశ్వర్లు, అయిలయ్య, కత్తుల నాగన్న, వెంకన్న పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో గూడూరులో సోమవారం పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు యాఖుబ్ పాష, వేం శ్రీనివాసరెడ్డి, నరేష్, కృష్ణ పాలొన్నారు.



కేసముద్రంలో బాణాసంచా కాలుస్తున్న టీడీపీ శ్రేణులు



నెల్లికుదురులో మిఠాయిలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



గూడూరులో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ ఎమ్డీ.ఫరీద్

సైడ్ కాల్వపై శ్లాబ్ నిర్మాణం

మహబూబాబాద్ టౌన్: మునిసిపల్ 10వ వార్డు పరిధిలోని బుక్క బజారు అండర్ బ్రిడ్జి సమీపంలో ప్రమాదకరంగా మారిన సైడ్ కాల్వపై సోమవారం శ్లాబ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు కౌన్సిలర్ ఎమ్డీ.ఫరీద్ స్పందించారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి ప్రమాదకరంగా మారిన డ్రెయినేజీపై శ్లాబ్ నిర్మాణానికి రూ.40 వేలు మంజూరు చేయించారు. దీంతో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీలు

నెల్లికుదురు: మండలంలోని నాయరాయణపురం, రాజులకొత్తపల్లి, బంజర గ్రామ కమిటీలను నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హెచ్.వెంకటేశ్వర్లు పార్టీ మండల అధ్యక్షుడు బైరు అశోక్‌గౌడ్ తెలిపారు. రాజుల కొత్తపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొండ వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా లింగంపెల్లి సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండ ఉపేందర్ రెడ్డి, కోశాధికారిగా తూళ్ల నరేందర్ బూత్ కమిటీ సభ్యులుగా గజ్జెల శ్యామ్ సుందర్, తూళ్ల వెంకన్న నియమించారు.

నారాయణపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఇనుగాల భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బొబ్బల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందాల కుమార స్వామి, కోశాధికారిగా పొట్టి రెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, బూత్‌కమిటీ సభ్యులుగా ఎలిమినేటి రవీందర్, బంజర కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా అరాల సుధాకర్, ఉపాధ్యక్షుడిగా మాలోతు భద్రు ప్రధాన కార్యదర్శిగా బోడ కృష్ణ, కోశాధికారిగా బోడ అశోక్ బూత్ సభ్యుడిగా బానోతు రవీందర్‌లను నియమించారు.

రాష్ట్ర స్థాయి కరాటేలో బంగారు పతకాలు



రాష్ట్ర స్థాయి కరాటేలో బంగారు పతకాలు సాధించిన మానుకోట విద్యార్థులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఈనెల 27 జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన నలుగురు విద్యార్థులు బంగారు పతకాలను సాధించినట్లు కోచ్ బానోత్ అర్జున్ సోమవారం తెలిపారు. షోటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కుమేతే విభాగంలో జి.కుమార్, ఎ.రాజ్‌కుమార్ బంగారు పతకాలు, కటాస్ విభాగంలో ప్రణయ్, బాలికల విభాగంలో భువన బంగారు పతాకాలు సాధించారన్నారు. సదరు విద్యార్థులను తెలంగాణ స్టేట్ చీఫ్ రెన్షి రచ్చ శ్రీను బాబు, కోచ్ వెంకటేష్, రమేష్ అభినందించారు.

తైక్వాండో చాంపియన్ షిప్‌కు మానుకోట ఎంపిక

మహబూబాబాద్ పట్టణంలో ఈ నెల 27న జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో మానుకోట ప్రథమ స్థానంలో నిలిచిందని కోచ్ కల్లేపల్లి రమేష్ తెలిపారు. మహబూబాబాద్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలనుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. జిల్లాలో తైక్వాండో క్రీడకు మంచి ఆదరణ ఉందన్నారు. ఇప్పటికే తైక్వాండో క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన గణత మానుకోటకు ఉందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ మాస్టార్ ఎండీ. సలీంపాషా, కోచ్ లు రాంబాబు, నవీన్, తిరుపతి,శ్రీకాంత్, పీఈటీలు శంకర్, విజయ్‌చందర్, రాజకుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం

టి-మాస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న

నెల్లికుదురు: ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని టీ-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న ఆరోపించారు. నెల్లికుదురులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ నేటికీ ఇచ్చిన హామీలను నేరవేర్చడం లేదన్నారు. విద్యా, వైద్యం కార్పొరేటు సంస్థల చేతుల్లో చిక్కుకుందన్నారు. వ్యవసాయాన్ని సంక్షోభంలో నెట్టి రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణమవుతోందన్నారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి వెనుక బడిన వర్గాల అభ్యున్నతి కోసమే టీ - మాస్ ఫోరం ఏర్పడిందన్నారు. సెప్టెంబర్ 9న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టీ-మాస్ ఫోరం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి సైదులు, బాబుగౌడ్, గుగులోతు నారాయణ, తోట నర్సయ్య, యాకూబ్ పాష, ఫోరండ్ల గణేష్, ఐలయ్య, తూళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌కి వేధింపులు

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం టీడీపీకి చెందిన ఉపసర్పంచ్ రఫీపై అధికార టీఆర్ఎస్ పార్టీ వేధింపులకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూనాయక్ ఆరోపించారు. కేసముద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తన అధికార, ధనబలాన్ని ఉపయోగించి రాజకీయ లబ్ధి కోసమే అవిశ్వాసం పెట్టారని ఆరోపించారు. ఆయన వెంట ఎలగలబోయిన వెంకన్న, అంబటి మహేందర్ రెడ్డి, తండ వెంకటేశ్వర్లు, గుగులోత్ వీరునాయక్, ఎమ్డీ.అయాబ్‌ఖాన్, చిర్రగోని సారయ్య, కొండేటి కళ్యాణ్, విజేందర్‌రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

అమినాపురం కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



కళ్లెం శ్రీనివాస్

కేసముద్రం : మండలంలోని అమినాపురం గ్రామ కాంగెస్ పార్టీ అధ్యక్షుడిగా కళ్లెం శ్రీనివాస్‌ను నియమించినట్లు గూడూరు బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా మడుపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామోజు చంద్రమౌళి, కార్యదర్శిగా జన్ను శ్రీను, సహాయ కార్యదర్శిగా కమ్మగిరి సాయి, కోశాధికారిగా కోడిరెక్కొ విజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంబటి మహేందర్‌రెడ్డి, డాక్టర్ ఉప్పుల ఏకాంతం, పోకల శ్రీనివాస్, జన్ను కట్టయ్య, మందుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం ఎమ్మార్సీ ఎదుట పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

సీపీఎస్ రద్దు చేయించడమే పీఆర్టీయూ లక్ష్యం

రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి

కేసముద్రం : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయించడమే లక్ష్యంగా పీఆర్టీయూ పనిచేస్తోందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి అన్నారు. వచ్చేనెల 1న సామూహిక సెలవును విజయవంతం చేయాలని కోరుతూ కేసముద్రం గాంధీసెంటర్ నుంచి ఎమ్మార్సీ వరకు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఈవో నర్సింహారావు సామూహిక సెలవుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీరం జనార్ధన్‌రెడ్డి, గజ్జెల విజయ్‌కుమార్, శ్రీధర్, పి.శ్రీనివాస్, బి.కుమారస్వామి, టి.పూర్ణచందర్, అనిత, శ్రీనివాసాచారి, కె.శంకర్, జగన్‌మోహన్‌రెడ్డి, టి.నమ్మాళ్‌వార్, పి.వెంకట్‌రెడ్డి, బి.నరేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కేసముద్రం : కేసముద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం జెండాను మండల అధ్యక్షుడు బానోత్ హాలునాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కంటిపూడి అరుణ్‌కుమార్, తోట సోమయ్య, సామల వీరభద్రం, వి.సామ్యేల్, వి.సిమోను, వి.స్వప్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

మహబూబాబాద్ రూరల్ : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. స్థానిక భట్టు అంజయ్య స్మారక భవనంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 28 అగస్టు 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ నిర్వహించిన ఉద్యమంపై జరిగిన కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి స్ఫూర్తితో పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రపంచ బ్యాంకులకు అనుగుణంగా పనిచేస్తూ విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేసి పేద ప్రజలపై భారం మోపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.లింగన్న, దేశెట్టి రాంచంద్రయ్య, ఎస్‌కె.తాజ్‌పాషా, ఐలయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి మహబూబాబాద్
4
మహబూబాబాద్ । మంగళవారం 29 ఆగస్టు 2017
మహబూబాబాద్ । గూడూరు । కేసముద్రం । నెల్లికుదురు

'సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి'

మహబూబాబాద్ టౌన్: గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాంబాబు సూచించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో 170 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై గ్రీవెన్స్‌కు వస్తారని వాటిని వెంటనే పరిష్కరించి నమ్మకం పెంచాలన్నారు. పరిష్కారానికి అనుకూలంగా లేని సమస్యలు ఉంటే 15 రోజుల్లో ఫిర్యాదు దారుడికి కారణాలను వివరించాలన్నారు. డోర్నకల్ గ్రీవెన్స్‌లో 5, గూడూరులో 2, దంతాలపల్లిలో 3, కేసముద్రంలో 3 ఫిర్యాదులు అందాయి. తొర్రూరులో నిర్వహించిన గ్రీవెన్స్‌కు కలెక్టర్ ప్రీతీమీనా హాజరయ్యారు.


జిల్లా కేంద్రంలో స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌చందర్ తదితరులు

2019లో తెలంగాణలో టీడీపీ విజయకేతనం

● పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌చందర్ ● నంద్యాల గెలుపుతో బాణసంచా పేల్చి స్వీట్ల పంపిణీ

మహబూబాబాద్ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో గెలిచిన విధంగానే 2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ గెలుపు బావుట ఎగురవేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చుక్కల ఉదయ్‌చందర్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో మానుకోట నెహ్రూ సెంటర్‌లో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడి పరిపాలన తీరుకు నంద్యాల ఉప ఎన్నిక రెఫరెండమన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి మల్లయ్య, గంట సంజీవరెడ్డి, బండి శ్రీను, మార్నేని రఘు, శ్రీనివాస్‌రెడ్డి, భోజ్యానాయక్, ఆగోతు కిషన్‌నాయక్, దిడుగు సుబ్బారావు, కట్ల వెంకన్న, బి.వెంకటేశ్వర్లు, ఎమ్డీ. ఇమాం, చుక్కల గోపి, రాంమోహన్‌రెడ్డి, పిట్టల రాము, వెంకన్న పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు అండగా...

మహబూబాబాద్ రూరల్ : తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలకు అండగా ఉంటుందని చెప్పడానికి నంద్యాలలో జరిగిన ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని టీడీపీ జిల్లా కార్యదర్శి భూక్య సునిత అన్నారు. నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపును పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలో సోమవారం బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు, కార్యదర్శి సూతా రపు వెంకటనారాయణ, కొత్త రాంరెడ్డి, రామ్మూర్తి, రాములు, వెంకటేష్, బిగ్యానాయక్, ఎడ్ల శ్రీను, ఎల్లయ్య, శ్రీనివాస్, సుమన్, మహేష్, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : నంద్యాల ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. ప్రజలు చంద్రబాబు నాయడి నాయకత్వానికే మద్దతు పలికారన్నారు. కార్యక్రమంలో బండారు దయాకర్, రావుల మురళి, ముదిగిరి సాంబయ్య, ఎస్‌కే.జానీ, పొలెపాక నాగరాజు, సుందర్ వెంకన్న, తాజొద్దిన్, ఎల్లగౌడ్, శ్రీను, కందాల కృష్ణమూర్తి, సత్యనారాయణ, జె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం టీడీపీ కార్యకర్తలు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బానోతు భోజ్యానాయక్ మాట్లాడుతూ టీడీపీ నీతి వంతమైన పాలనకే ప్రజలు పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో గొట్టిముక్కుల ఆదిరెడ్డి, పులి రామచంద్రు, వెంకట్‌రెడ్డి, వరిపెల్లి ఉప్పలయ్య, యాసం వెంకటేశ్వర్లు, అయిలయ్య, కత్తుల నాగన్న, వెంకన్న పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో గూడూరులో సోమవారం పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్ పాష, వేం శ్రీనివాసరెడ్డి, నరేష్, కృష్ణ పాల్గొన్నారు.


కేసముద్రంలో బాణాసంచా కాలుస్తున్న టీడీపీ శ్రేణులు


నెల్లికుదురులో మిఠాయిలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


గూడూరులో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ ఎమ్డీ.ఫరీద్

సైడ్ కాల్వపై శ్లాబ్ నిర్మాణం

మహబూబాబాద్ టౌన్: మునిసిపల్ 10వ వార్డు పరిధిలోని బుక్క బజారు అండర్ బ్రిడ్జి సమీపంలో ప్రమాదకరంగా మారిన సైడ్ కాల్వపై సోమవారం శ్లాబ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు కౌన్సిలర్ ఎమ్డీ.ఫరీద్ స్పందించారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి ప్రమాదకరంగా మారిన డ్రెయినేజీపై శ్లాబ్ నిర్మాణానికి రూ.40 వేలు మంజూరు చేయించారు. దీంతో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీలు

నెల్లికుదురు: మండలంలోని నాయరాయణపురం, రాజులకొత్తపల్లి, బంజర గ్రామ కమిటీలను నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హెచ్.వెంకటేశ్వర్లు పార్టీ మండల అధ్యక్షుడు బైరు అశోక్‌గౌడ్ తెలిపారు. రాజుల కొత్తపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొండ వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా లింగంపెల్లి సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండ ఉపేందర్ రెడ్డి, కోశాధికారిగా తూళ్ల నరేందర్ బూత్ కమిటీ సభ్యులుగా గజ్జెల శ్యామ్ సుందర్, తూళ్ల వెంకన్న నియమించారు.

నారాయణపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఇనుగాల భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బొబ్బల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందాల కుమార స్వామి, కోశాధికారిగా పొట్టి రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, బూత్‌కమిటీ సభ్యులుగా ఎలిమినేటి రవీందర్, బంజర కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా అరాల సుధాకర్, ఉపాధ్యక్షుడిగా మాలోతు భద్రు ప్రధాన కార్యదర్శిగా బోడ కృష్ణ, కోశాధికారిగా బోడ అశోక్ బూత్ సభ్యుడిగా బానోతు రవీందర్‌లను నియమించారు.

రాష్ట్ర స్థాయి కరాటేలో బంగారు పతకాలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఈనెల 27న జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన నలుగురు విద్యార్థులు బంగారు పతకాలను సాధించినట్లు కోచ్ బానోత్ అర్జున్ సోమవారం తెలిపారు. షోటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కుమితే విభాగంలో జి.కుమార్, ఎ.రాజ్‌కుమార్ బంగారు పతకాలు, కటాస్ విభాగంలో ప్రణయ్, బాలికల విభాగంలో భువన బంగారు పతకాలను సాధించారన్నారు. సదరు విద్యార్థులను తెలంగాణ స్టేట్ చీఫ్ రెన్సి రచ్చ శ్రీను బాబు, కోచ్ వెంకటేష్, రమేష్ అభినందించారు.


రాష్ట్ర స్థాయి కరాటేలో బంగారు పతకాలు సాధించిన మానుకోట విద్యార్థులు

తైక్వాండో చాంపియన్ షిప్‌కు మానుకోట ఎంపిక

మహబూబాబాద్ పట్టణంలో ఈ నెల 27న జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో మానుకోట ప్రథమ స్థానంలో నిలిచిందని కోచ్ కల్లేపల్లి రమేష్ తెలిపారు. మహబూబాబాద్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలనుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. జిల్లాలో తైక్వాండో క్రీడకు మంచి ఆదరణ ఉందన్నారు. ఇప్పటికే తైక్వాండో క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన ఘనత మానుకోటకు ఉందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ మాస్టార్ ఎండీ. సలీంపాషా, కోచ్ లు రాంబాబు, నవీన్, తిరుపతి,శ్రీకాంత్, పీఈటీలు శంకర్, విజయ్‌చందర్, రాజకుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం

టి-మాస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న

నెల్లికుదురు: ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని టీ-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న ఆరోపించారు. నెల్లికుదురులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ నేటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. విద్యా, వైద్యం కార్పొరేటు సంస్థల చేతుల్లో చిక్కుకుందన్నారు. వ్యవసాయాన్ని సంక్షోభంలో నెట్టి రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణమవుతోందన్నారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి వెనుక బడిన వర్గాల అభ్యున్నతి కోసమే టీ - మాస్ ఫోరం ఏర్పడిందన్నారు. సెప్టెంబర్ 9న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టీ-మాస్ ఫోరం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇనంపల్లి సైదులు, బాబుగౌడ్, గుగులోతు నారాయణ, తోట నర్సయ్య, యాకూబ్ పాష, ఫోరండ్ల గణేష్, ఐలయ్య, తూళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌కి వేధింపులు

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం టీడీపీకి చెందిన ఉపసర్పంచ్ రఫీపై అధికార టీఆర్ఎస్ పార్టీ వేధింపులకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూనాయక్ ఆరోపించారు. కేసముద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తన అధికార, ధనబలాన్ని ఉపయోగించి రాజకీయ లబ్ధి కోసమే అవిశ్వాసం పెట్టారని ఆరోపించారు. ఆయన వెంట ఎలగలబోయిన వెంకన్న, అంబటి మహేందర్ రెడ్డి, తండ వెంకటేశ్వర్లు, గుగులోత్ వీరునాయక్, ఎమ్డీ.అయూబ్‌ఖాన్, చిర్రగోని సారయ్య, కొండేటి కళ్యాణ్, విజేందర్‌రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

అమినాపురం కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

కేసముద్రం : మండలంలోని అమినాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కల్లెం శ్రీనివాస్‌ను నియమించినట్లు గూడూరు బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా మడుపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామోజు చంద్రమౌళి, కార్యదర్శిగా జన్ను శ్రీను, సహాయ కార్యదర్శిగా కమ్మగిరి సాయి, కోశాధికారిగా కోడిరెక్కొ విజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంబటి మహేందర్‌రెడ్డి, డాక్టర్ ఉప్పల ఏకాంతం, పోకల శ్రీనివాస్, జన్ను కట్టయ్య, మండుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


కల్లెం శ్రీనివాస్

'బియ్యం అక్రమ రవాణదారులపై చర్యలు తీసుకోవాలి'

తొర్రూరు: రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సేవాలాల్ జన సమితి రాష్ట్ర కార్యదర్శి అజ్మీర రాజేందర్‌నాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

'విద్యుత్ అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి'

తొర్రూరు: విద్యుత్ అమరుల ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కొత్తపల్లి రవి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు, బడా కంపెనీలకు అనేక రాయితీలు ఇస్తూ రైతులను విస్మరించడం తగదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దల వెంకటయ్య, ఉప్పలయ్య, శ్రీను, సోమయ్య, మోహన్, మల్లేష్, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలో.....

పట్టణ కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల మృతికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇరుగు నాగన్న, ఇరుగు అనిల్, ఐలయ్య, ఉపేందర్, వెంకట్‌రెడ్డి, నాగన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

క్లినిక్‌లు, డయాగ్నో కేంద్రాల్లో తనిఖీలు

మరిపెడ : అనుమతులు లేకుండా వైద్య పరీక్షలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా మలేరియా నియంత్రణ అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం డీఎంఅండ్‌హెచ్‌వో ఆదేశాలతో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్లినిక్‌లు, డయాగ్నో కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాంపూర్ కాలనీలో ఉన్న డయాగ్నో కేంద్రంలో ఎలాంటి అర్హత పత్రాలు లేకుండా ఎక్స్ రేలు తీస్తున్నారని పేర్కొన్నారు. ఆ కేంద్రానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పర్మిషన్ లేదన్నారు. స్వామి నర్సింగ్ హోంలో 10వ తరగతి అర్హత కలిగిన విద్యార్థితో ఎక్స్‌రేలు తీయిస్తున్నారని అన్నారు. ఎస్ఎస్ డయాగ్నో సెంటర్‌లో రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్నారని పేర్కొన్నారు. నందిని క్లినిక్ నిర్వహిస్తున్న బీఎస్ రాజుకు అర్హత లేకపోవడమే కాక 6 బెడ్లతో అత్యాధునిక వైద్యాన్ని, అత్యంత పవర్ కలిగిన ఆంటిబయాటిక్స్ మందులను రోగులకు పంపిణీ చేస్తున్నాడని అన్నారు. క్లినిక్ బోర్డును తొలగించి ప్రథమ చికిత్స కేంద్రంగా మార్చాలని సూచించినట్లు తెలిపారు. ఇందుకు మూడు రోజుల గడువు ఇచ్చినట్లు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి, జిల్లా ఎంఆర్ కో ఆర్డినేటర్ ఎం రాజేష్, సీసీ గోవర్ధన్, శ్రీహరి పాల్గొన్నారు.

వినాయకుడి సన్నిధిలో గోపూజ

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని సూపర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గోపూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బిజ్జాల అనిల్‌కుమార్ మాట్లాడుతూ భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'గీత కార్మికులకు షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి'

మహబూబాబాద్ టౌన్: రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల కు ఎలాంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణం లో సోమవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీత కార్మిక వృత్తిలో భాగంగా చెట్టుమీది నుంచి పడి ప్రమాదం సంభవించి మరణించిన కుటుంబాల కు, శాశ్వత వికలాంగులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియో వర్తిం పజేయాలని సూచించారు. పింఛన్ తీసుకున్న వారికి ఎక్స్‌గ్రే షియ వర్తించదంటూ ఇటీవల ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దానిని రద్దు చేసి అంద రికీ ఎక్స్‌గ్రేషియాను వర్తింపజేయాలని కోరారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


వీహెచ్‌పీఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నేత పీరయ్య

మహబూబాబాద్ టౌన్: మహబూబాబాద్ పట్టణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సంఘం పతాకాన్ని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీహెచ్‌పీఎస్ ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిందన్నారు. వీహెచ్‌పీఎస్ పోరాటాల ఫలితంగా దివ్యాంగులకు నెలకు రూ.1500 పింఛన్ సాధించినట్లు చెప్పారు. వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పోలెపాక శంకర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి మరిన్ని ఉద్యమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ధర్మారపు కనకయ్య, సురుగు ఐలయ్య, సతీష్, వీరస్వామి, పరమేశ్వరి, నాగముని, ఐలేష్, తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బూర్ల ఉపేందర్, సంపత్, చెడిపాక ఉప్పలయ్య, శోభన్‌బాబు, రాజు, దుగ్గి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

'అమరుల ఆశయాలు కొనసాగించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్డీ నాయకుడు బాబన్న

మహబూబాబాద్ రూరల్ : అమరుల ఆశయాలు కొనసాగించే విధంగా కార్యకర్తలు, ప్రజలు ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కె.బాబన్న అన్నారు. ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఆందోళన చేస్తున్న వారిపై జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెంది నేటికి 16 సంవత్సరాలు పూర్తయిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, పైండ్ల యాకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడా పోటీలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి బలరామరావు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. అండర్-16 విభాగంలో జిల్లాకు చెందిన పాఠశాల విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని వివరించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్ ఫోటోలు, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లను వెంట తీసుకు రావాలని సూచించారు.

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్ : పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఉచితంగా చీరెల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగే విధంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎస్సీలకు 5, ఎస్టీలకు 5, బీసీలకు 30, మైనారిటీలకు 7 చొప్పున మొత్తం 47 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోనె ఉమారాణిశ్రీపతి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, ఆర్ఐ సుధాకర్‌నాయక్, కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, నిమ్మల శ్రీను, చౌడవరపు రంగన్న, బేతోలు సర్పంచ్ గద్దపాటి సంతోష్, గోగుల రాజు, నిలేష్‌రాయ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన...

మహబూబాబాద్ టౌన్: మహబూబాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులను సోమవారం బానోత్ శంకర్‌నాయక్ పరిశీలించారు. ఎన్ని రోజుల్లో పూర్తవుతుందని ఆర్‌అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ రవీందర్, డీఈ సుందర్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు మార్నేని వెంకన్న చౌడవరపు రంగన్న పాల్గొన్నారు.

గణనాథుడికి మునిసిపల్ చైర్‌పర్సన్ పూజలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్‌లో శ్రీ మహాలక్ష్మీ గణపతి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమామురళీనాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నూతనంగా ఆవిర్భవించిన మహబూబాబాద్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేవిధంగా చూడాలని గణనాథుడిని వేడుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా సుఖసంతోషాలతో తులతూగే విధంగా దీవెనలు అందించాలని లంబోధరుడిని కోరామన్నారు.

ఈ పూజా కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎస్వీ.నాగేశ్వర్‌రావు, సోమ శ్రీనివాస్, సోమ వీరన్న, శ్రీ రంగం రామారావు, సోమ రాం బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు, తండాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దార్లశివరాజ్

మహబూబాబాద్ టౌన్: జిల్లాలోని గ్రామాలు, తండాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మానుకోట జిల్లా అధ్యక్షుడు దార్లశివరాజ్ డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికి పాలకులు మారుతున్నారే తప్ప గ్రామాలు అభివృద్ధి చెందిన దాఖలాలు కన్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుగులోతు రమేష్, వీరన్న, రవి, సుమన్, బాలాజీ, లక్ష్మన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'కనీస వేతనం రూ.11,390 ఇవ్వాలి'

మహబూబాబాద్ రూరల్ : మండల సమాఖ్యలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ కనీస వేతనం రూ.11,390 చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్తినేని ధర్మారావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల సమాఖ్య సిబ్బంది చేస్తున్న సమ్మె సోమవారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ధర్మారావు వారికి సంఘీభావం తెలిపారు. వారి నుంచి వినతి పత్రం స్వీకరించి మాట్లాడుతూ.. ప్రతీ కార్మికుడికి రోజు రూ.337 చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తచట్టం తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇష్టంవచ్చినట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జెట్లి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. దీక్షలో మమత, శోభారాణి, రజిత, చంద్రమ్మ, స్వరూప, వెంకటమ్మ ఉన్నారు. బీజేపీ నాయకులు యాప సీతయ్య, లక్ష్మణ్‌రావు, రాధా పటేల్, మురళీ, రాఘవులు, రాంబాబు, వెంకన్న, బాలునాయక్, చుక్కల నరేష్ పాల్గొన్నారు.

రేకులతండాలో అన్నదానం

కేసముద్రం : మండలంలోని ధన్నసరి శివారు రేకులతండాలో సోమవారం టీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గుగులోత్ వీరునాయక్, బానోత్ శంకర్, బోడ బాలు, రాజు, బానోత్ భీమ, వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్ ఇవ్వాలి'

మహబూబాబాద్ టౌన్: గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలుగా పని చేసి అభివృద్ధికి పాటు పడిన మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్ ఇవ్వాలని మాజీ సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ ఆంగోతు కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పాటు పడిన గ్రామ ప్రజా ప్రతినిధులు నేడు దుర్భర జీవితం గుడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ, పంజాబ్, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో మాజీ ప్రజా ప్రతినిధులకు రూ. 4 వేల పింఛన్‌ను ఇస్తున్నారన్నారు. తెలంగాణలో కూడ నెలకు రూ.6 వేల ఫించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తోట భిక్షం, బెల్లంకొండ శ్రీనివాస్, బోడ సేవ్యానాయక్, బుచ్చిరెడ్డి, లక్ష్మిపతి, శ్రీలత, బయ్య గోవర్ధన్, పద్మవెంకట్‌రెడ్డి, ఈశ్వరయ్య, నాగయ్య, వెంకటమ్మ, నంద్యా, హచ్యా పాల్గొన్నారు.

బీహార్ బాధితుల కోసం ఆర్థిక సాయం

గూడూరు : బీహార్ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన అకాల వర్షాలకు ఇబ్బందులకు గురవుతున్న ప్రజల కోసం తమ వంతు సహాయంగా రూ.20 వేలను బీహార్ వరద బాధిత ట్రస్టుకు అందజేయనున్నట్లు గూడూరు మజీద్ కమిటీ సభ్యులు సోమవారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరీమ్, సలీమ్, అంజూ, రఫీ, ఇస్మాయిల్, సుభానీ పాల్గొన్నారు.

'హాచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమపాఠశాలలో రెండు సంవత్సరాలుగా విధులకు హాజరు కాని ఉపాధ్యాయురాలికి నెలనెల వేతనాలు ఇస్తున్న హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ బహుజన విద్యార్థి సంఘం(టీబీఎస్‌ఎఫ్), ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం, బీవీఎఫ్ నాయకులు దర్శనం రామకృష్ణ, సీమాన్ జిల్లా రెవెన్యూ అధికారికి సోమవారం వినతి పత్రాన్ని అందచేశారు.

రద్దయిన అవిశ్వాసం

- నాటకీయ పరిణామాల నడుమ ఉపసర్పంచ్ రాజీనామా ఆమోదం
- టీడీపీ సెల్ఫ్‌గోల్‌తో ఖంగుతిన్న అధికార పార్టీ
- ఆద్యంతం ఉత్కంఠ


స్టేషన్ కేసముద్రం జీపీలో అవిశ్వాసం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో భాస్కర్‌రావు, వార్డు సభ్యులు

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అవిశ్వాస వ్యవహారం ఆద్యంతం నాటకీయ పరిణామాల నడుమ ఉత్కంఠతగా కొనసాగింది. టీఆర్‌ఎస్ వార్డు సభ్యులు పెట్టిన అవిశ్వాసం కంటే ముందే టీడీపీ ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ తన రాజీనామాను ఆమోదింపజేసుకోవడంతో అధికార పార్టీ వార్డు సభ్యులు ఖంగుతిన్నారు. గతనెల 31న వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం ప్రకటించిన విషయం విదితమే. ఈమేరకు సోమవారం ఉదయం 11 గంటలకు మహబూబాబాద్ ఆర్డీవో భాస్కర్‌రావు అవిశ్వాస తీర్మానానికి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 12మంది టీఆర్‌ఎస్ వార్డు సభ్యులు సమావేశ సమయానికి నేరుగా జీపీ కార్యాలయానికి వచ్చారు. అయితే అంతకు కొద్ది గంటలకు ముందే ఎంపీడీవోకు తన రాజీనామా లేఖను రఫీ లిఖితపూర్వకంగా అందజేశారు. దీంతో ఉపసర్పంచ్ రాజీనామా చేసినందున అవిశ్వాస సమావేశాన్ని రద్దు చేస్తున్నామని ఆర్డీవో ప్రకటించారు.

దీంతో అధికార పార్టీ వార్డు సభ్యులు ఉపసర్పంచ్ రాజీనామాను ఆమోదించడంపై ఎంపీడీవో అరుణాదేవితో వాదనకు దిగారు. ఒక పార్టీకి మద్దతు పలుకుతూ ఆఘమేఘాల మీద రాజీనామాను ఆమోదించడమేంటని ప్రశ్నించారు. తాము నిబంధనల ప్రకారమే వ్యవహరించామని అధికారులు బదులిచ్చారు. ఇదిలా ఉండగా అవిశ్వాసానికంటే ముందే ఉపసర్పంచ్ రాజీనామా చేసి 'సెల్ఫ్‌గోల్'తో అధికార పార్టీ నాయకులకు, వార్డు సభ్యులకు తమ విజయానందాన్ని మిగల్చకుండా చేశారు. జీపీలో అసలు ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఈ అవిశ్వాసం కోసం కొందరు భారీగా డబ్బులు ఖర్చు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో తాము గెలిచినట్లా, ఓడినట్లా అనేది గందరగోళంలో పడిపోయారు. గతంలో అవిశ్వాసం సమయంలో ఉపసర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్‌కు కనీసం మూడు నెలల సమయం పట్టిందని ఈ లోగా పదవీకాలం పూర్తవుతుందని, ఇక కొద్ది నెలలకు ఇంత వ్యయప్రయాసలు పడడం వృథా అని చర్చించుకుంటున్నారు.

అధికార దాహంతోనే మైనారిటీపై అవిశ్వాసం..

ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని మైనారిటీ ఉపసర్పంచ్ రఫీపై కేవలం అధికార దాహం, ఎమ్మెల్యే ప్రోద్బలంతో ఆ పార్టీ నాయకులు అవిశ్వాసం పెట్టారని టీడీపీ మండల అధ్యక్షుడు గంట సంజీవరెడ్డి ఆరోపించారు. కేసముద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బండారు దయాకర్, రావుల మురళి, ముదిగిరి సాంబయ్య, ఎస్‌కె.జానీ, పోలెపాక నాగరాజు, సుందర్ వెంకన్న, తాజొద్దీన్, ఎల్లగౌడ్, శ్రీను, కందాల కృష్ణమూర్తి, సత్యనారాయణ, జె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నర్సింహులపేట: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దనాగారం గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం జంపాల వెంకన్న చెందిన రూ 30 వేల విలువ గలల గేదె రోజు వారి మాదిరిగా మేతకు వెళ్లగా గ్రామ శివారు ముత్యాలయ్మ ఆలయం సమీపంలో ప్రమాదవశాత్తు కరెంట్ తీగలు తగిలి అక్కక్కడే మృతి చెందిందన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని సర్పంచ్ కొమ్ము ఉపేందర్ పుల్లయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, గ్రామస్తులు వీరన్న, ప్రవీణ్, సోమిరెడ్డి డిమాండ్ చేశారు.

చరిష్మా కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్

- ఎమ్మెల్యే రెడ్యానాయక్
- రూ.90 కోట్లతో గొర్రెల పంపిణీకి శ్రీకారం



ఉగ్గంపల్లిలో గొల్ల,కురుమలకు గొర్రెలు పంపిణీ చేస్తున్న రెడ్యానాయక్

చిన్నగూడూరు: దేశంలోనే చరిష్మా కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన పాలనను ఇతర రాష్ట్రాలు సైతం అధ్యయనం చేస్తున్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గొల్ల, కురుమలకు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పం పిణీ చేశారు. డోర్నకల్ నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో 7623 గొల్ల, కురుమల గొర్రెలు అందజేయడం ద్వా రా రూ.90 కోట్లు ప్రభుత్వం వ్యయం చేస్తోందన్నారు. తొలి విడతగా 3800 మందికి 75 శాతం రాయితీపై రూ.45 కోట్లతో గొర్రెలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు రెడ్యా వెల్లడించారు.

కాళేశ్వరం నది జలాలతో సస్య శ్యామలం

స్వల్ప వర్షపాత నమోదుతో కరువులో ఉన్న డోర్నకల్‌కు కాళేశ్వరం ద్వారా సాగు, తాగు నీరు అందించి సస్య శ్యామలం చేయటానికి ఆహర్నిషలు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

నాటిన మొక్కలు సంరక్షించాలి

మానవ మనుగడ చెట్లతో ముడిపడి ఉందని ప్రకృతి సమతుల్య త పట్టు తప్పితే జీవుల మనుగడకే ముప్పని ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాయలం చైర్మన్ గూడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి హనుమాన్ ఆలయంలో మొక్కలు నాటారు.

పల్లెలకు జీవం పోస్తున్న ప్రభుత్వం: గుడిపూడి నవీన్

కనుమరుగవుతు్న కుల వృత్తులకు జీవం పరిరక్షిస్తూ పల్లెలకు రాష్ట్ర ప్రభుత్వం జీవం పోస్తుందని జిల్లా గ్రంథాలయం చైర్మన్ గూడిపూడి నవీన్‌రావు అన్నారు. గీత, చేనేత కార్మికులకు పింఛన్లు, రజక, ముదిరాజ్‌ల అభ్యున్నతికి రాయితీపై రుణాలు అందజేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేన్నారు. సమావేశంలో ఎంపిపి తాళ్లపల్లి రాణి శ్రీనివాస్, జడ్పీటీసీ బాల్ని మాణిక్యం, సర్పంచ్ దారమల్ల మంజుల, మండల కోఅప్షన్ సభ్యులు షేక్ అయూబ్ పాషా, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలుపుతో నాయకుల సంబరాలు



మిఠాయిలు పంచుకుంటున్న టీడీపీ శ్రేణులు

తొర్రూరు: ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నిక ల్లో టీడీపీ అభ్యర్థి భూమ బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో సోమవారం పట్టణ కేం ద్రంలో టీడీపీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలను పంచి పెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బోగ భాస్కర్, నాయకులు చిత్తరంజన్, సోమయ్య, మహేందర్, మదార్, యాకయ్య, కొమురెల్లి, వెంకన్న, యాకయ్య, వెంకటయ్య భాస్కర్, రామచంద్రయ్య, రాములు, నారాయణ, ఐలయ్య, వెంకట్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ



మండల కేందంలో ర్యాలీ చేస్తున్న విద్యుత్ సిబ్బంది

దంతాలపల్లి: మండల కేంద్రంలో సోమవారం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో(327)సెప్టెంబర్ 8న జరిగే విద్యుత్ సంఘాల ఎన్నికల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు భట్టునాయక్ ఆ సంఘంకు మద్దతు పలికారు. అనంతరం ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. హనుమానాయక్ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బందిల సమస్యలపై నిత్యం పోరాడుతున్న 327 కార్మికుల నాయకులను గెలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలునాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

‘సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు’

దంతాలపల్లి: పీహెచ్‌సీలో పని చేసే వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పదని సోమవారం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రామారావు హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన పీహెచ్‌సీని గంటలు 10కి అకస్మీకంగా తనిఖీ చేయడంతో వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. సీజనల్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తే వైద్య సిబ్బందికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. సబ్‌సెంటర్లలో పని చేసే సిబ్బందిలు స్థానికంగానే ఉండాలన్నారు. అనంతరం ఎంఆర్ వ్యాక్సిన్ స్టోరేజిని పరిశీలించారు. ఈసందర్భంగా ఫార్మసిస్టు, స్టాఫ్‌నర్సు ఇందిరలను పలు సూచనలు చేశారు.

‘సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి’



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూఎస్‌పీసీ నాయకులు

తొర్రూరు(పెద్దవంగర): సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని యూఎస్‌పీసీ నాయకులు కోరారు. సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలో సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమారపు ఐలయ్య మాట్లాడుతూ ఉద్యోగులంతా ఏకమై పాత పింఛన్ విధానం సాధించుకునే వరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, సురేష్, శేఖర్, ఆంజనేయులు, కృష్ణ, కుమారస్వామి, చిరంజీవి, అనిత, సురేందర్, యాకయ్య, తారాసింగ్ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి:సీపీఎస్ విధానంను వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానంను పునరుద్దరించాలని టీడీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రూపిరెడ్డి రాంరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 1ని పెన్షన్ విఘాత దినంగా పాటించాలని కోరారు. కార్యక్రమంలో టీడీటీఎఫ్ మండల అధ్యక్షుడు చంద్రశేఖరచారి, ఉపాధ్యాయులు బొమ్మ శ్రీనువాస్, బ్రహ్మానంధరెడ్డి, దర్గయ్య, యాకమల్లు, ఫిరోజ్, యాకూబ్‌అలీ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంఆర్‌సీ భవనంలో ఉపాధ్యాయ సంఘాల నేతలతో ఎంఈవో బూర వెంకన్న, క్రాంతికుమార్‌లు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటశ్వర్లు, కే చంద్రారెడ్డి, టీ సురేందర్, గుప్త, బీ గోవర్ధన్, కృష్ణమూర్తి, ఇందిర, పద్మావతి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ప్రచార ఆర్భాటానికే రెడ్యాపై విమర్శలు’

చిన్న గూడూరు: డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్. రెడ్యానాయక్ పై ప్రచారం ఆర్భాటానికే ఆరోపణలు చేస్తున్నారని మహబూబాబాద్ రోటరీ క్లబ్ చైర్మన్, టీఆర్ఎస్ నేత మూల మురళీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుండంరాజుపల్లిలో ఆయన మాట్లాడుతూ అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ గునిగంటి వెంకన్న పలువురు నేతలు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

నర్సింహులపేట: ఆర్య వైశ్య సంఘం మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొదుమూరి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా దానం వేదయ్య, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడిగా చెన్నూరి ఆశోక్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చెన్నూరి వెంకన్న, ఎం, ఉపేందర్, వెంకన్న, నరేష్, విక్రం, మోహన్‌రావు పాల్గొన్నారు.

‘విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించాలి’

చిన్నగూడూరు: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుగులోతు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ పునాదులపై నిలిచిన తెలంగాణ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు దాసరి దేవేందర్, సురేష్, శ్రీను, రవి, రమేష్ పాల్గొన్నారు.

‘మీజిల్స్ రుబెల్లా టీకాలను సద్వినియోగం చేసుకోవాలి’

తొర్రూరు(పెద్దవంగర): మీజిల్స్ రుబెల్లా టీకాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రామారావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలపై అపోహ పడకుండా తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు బాల బాలికలకు టీకాలను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పీహెచ్‌సీ వైద్యుడు విజయ్‌కుమార్, హైస్కూల్ హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు నర్సరాజు మృతికి నివాళి

తొర్రూరు: ఖాజీపేటలో ఓ దినపత్రికలో సీనియర్ జర్నలిస్టుగా పని చేస్తున్న వి. నర్సరాజు(85) మృతితో తొర్రూరు జర్నలిస్టులు సోమవారం అమరవీరుల స్థూపం ఎదుట ఆయన చి త్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు దూలం శ్రీనివాస్, తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నర్సరాజు 45ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో పని చేసి జిల్లాలోని జర్నలిస్టులందరికి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఆయన మృతిపై విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు రమణ, చీకటి శ్రీనివాస్, ఎన్. అశోక్, రాము, వినోద్‌రెడ్డి, రమేష్, సుధాకర్, సుమన్, రాంబాబు,శ్రీధర్ పాల్గొన్నారు.

మండల జాగృతి కన్వీనర్‌గా బ్రహ్మాం



మరిపెడ: మండల జాగృతి కన్వీనర్‌గా అనుముల బ్రహ్మాంను ఎన్నుకున్న ట్లు జిల్లా జాగృతి కన్వీనర్ జీ. వేణు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రామాలయంలో సమావేశం జరిగింది. కో కన్వీనర్‌గా ఏడెల్లి లాలయ్య, నియోజకవర్గ కోకన్వీనర్‌గా తొట్టి గౌతంను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

చీరల పంపిణీకి అర్హుల గుర్తింపు

దంతాలపల్లి: ప్రభుత్వం దసరా సందర్భంగా పంపిణీ చేయనున్న చీరల పంపిణీకి అర్హులను గుర్తించినట్టు తహసీల్దార్ సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన 11,160 మంది మహిళలను సర్వే ద్వారా గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికను పంపించినట్టు ఆయన తెలిపారు.



దీక్షల్లో పాల్గొని మాట్లాడుతున్న ఆవారి శ్రీనివాస్

సమాన పనికి సమానవేతనమివ్వాలి

యూటీఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ ఆవారి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిబ్బంది సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహబూబాబాద్ పట్టణంలోని అమరవీరుల స్థూపం సమీపంలో సంఘం ఆధ్వర్యంలో సోమవారం దీక్షలు చేపట్టారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయినీలు ప్ల కార్డులతో ధర్నాలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ మాట్లాడుతూ...కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న వారికి వేసవి సెలవుల్లో వేతనాన్ని చెల్లించాలని, ఉపాధ్యాయినీలను, సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, హెల్త్‌కార్డులు జారీ చేయాలని, 10వ పీఆర్సీ ప్రకారం వేతనాలు ఇవ్వాలనీ, వెట్టి చాకిరీని నివారించాలనీ డిమాండ్ చేశారు. ఈ దీక్షకు సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు సాదుల శ్రీనివాస్, విజయ్‌సారధి సంఘీభావం తెలిపారు. అనంతరం సదరు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా పాలనాధికారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మురళీకృష్ణ, మల్లారెడ్డి, స్వప్న, రమేష్, యాకూబ్, నాగమల్లయ్య, లింగ్యానాయక్, అజీజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: అర్జున్‌రెడ్డి
ఎస్-2సినిమాస్: వివేకం, విఐపి-2, అర్జున్‌రెడ్డి, నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి, ఫిదా, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: డిజే దువ్వాడ జగన్నాథం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవిమాల్: వివేకం, లై,జయ జానకి నాయక
శ్రీదేవిమాల్: అర్జున్‌రెడ్డి,ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవిమాల్: విఐపి-2, నేనే రాజు

కాజీపేట

భవాని: అర్జున్‌రెడ్డి
శాంభవి: విఐపి-2

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : వివేకం
వెంకట్రామ : అర్జున్‌రెడ్డి
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : నేనే రాజు నేనే మంత్రి

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్


శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : అర్జున్‌రెడ్డి
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : వివేకం

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అంగన్‌వాడీలో వేడి పాలల్లో పడిన బాలుడు

45 శాతం కాలిన శరీరం

ఎంజీఎం ఎమర్జెన్సీ వార్డులో చికిత్స

అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణం

బాధ్యులైన టీచర్, ఆయాల తొలగింపునకు ఉత్తర్వులు

చికిత్సకు అయ్యే ఖర్చు భరిస్తాం : మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ విజయేంద్రబోయి



బాలుడికి పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేస్తున్న వైద్యులు



అంగన్‌వాడీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న శిశు సంక్షేమ అధికారి లెనినా

దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా): అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యంతో అభంశుభం తెలియని మూడేళ్ల బాలుడు వేడి పాల గిన్నెలో పడి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో జరిగింది.

మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ రెండో సెంటర్(ఎస్సీ కాలనీ సెంటర్)లో ఏడుగురు మూడేళ్లలోపు పిల్లలు హాజరయ్యారు. ఈక్రమంలో అంగన్‌వాడీ సెంటర్ గదిలో మండల కేంద్రానికి చెందిన సోమారపు ప్రణీత్‌తేజతో పాటు మరొకరు సరదాగా నెట్టుకుంటూ గదిలో ఉన్న పాలగిన్నెలో పడడంతో ప్రణీత్‌తేజ్‌కు తీవ్రగాయాలయ్యాయి. అంగన్‌వాడీ టీచర్ సోమారపు విజయ్, ఆయా లక్ష్మి వెంటనే స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. ఈక్రమంలో అక్కడి వైద్యులు సీతారాంరాజు, అక్షయ్ బాలుడికి ప్రథమ చికిత్స చేసి వరంగల్ ఎంజీఎంకు రెఫర్ చేశారు. బాలుడికి 45 శాతం పాలతో శరీరం కాలిపోయిందన్నారు.

పరిశీలించిన జిల్లా శిశు సంక్షేమ అధికారి

అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే పాల గిన్నెలో బాలుడు పడ్డాడనే సమాచారంతో జిల్లా శిశు సంక్షేమ అధికారి లేనినా, సీడీపీవో శిరీష, చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా అధికారి ఎస్. ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన విషయంపై జిల్లా కలెక్టర్ ప్రీతీమీనా, శిశు సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ విజయేంద్రబోయిలకు ఫోన్లో సమాచారం అందించారు. దీంతో విజయేంద్రబోయి, కలెక్టర్ ప్రీతీమీనా ఆదేశాల మేరకు అంగన్‌వాడీ సెంటర్ టీచర్ విజయతో పాటు, ఆయా లక్ష్మిలను విధుల నుంచి తొలగిస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

అనంతరం బాలుడి ఆరోగ్యంపై కలెక్టర్ ప్రీతీమీనా ఐసీడీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిశు సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ విజయేంద్రబోయి ఖర్చును తామే భరిస్తామని చెప్పారు. నాణ్యమైన వైద్యం అందించేందుకు అధికారులు, తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటున్నారు.

కాగా, సంబంధిత సూపర్‌వైజర్ల పర్యవేక్షణ లోపంతోనే ఈ సంఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

గున్నేపల్లిలో అంగన్‌వాడీ టీచర్ తొలగింపు

దంతాలపల్లి: మండలంలోని గున్నేపల్లి గ్రామంలోని రెండో అంగన్‌వాడీ టీచర్ మద్దుల రజితను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సోమవారం జిల్లా శిశు సంక్షేమాధికారి లెనినా తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పీడీ శిరిష ఇచ్చిన నివేదికలో రజిత గత సంవత్సరం పాటు విధులకు గైర్హాజరు కావడంతో మూడుసార్లు మెమోలు జారీ చేసిన స్పందన లేకపోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగింపునకు చర్యలు తీసుకున్నామన్నారు.

పశువులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత



పోలీసులు పట్టుకున్న కంటైనర్

మహబూబాబాద్ క్రైం : పశువులను భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న కంటైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా పశువులను తరలిస్తున్న కంటైనర్ రావడంతో పరిశీలించారు. అందులో సుమారు 45 ముసలి ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. సదరు ఎద్దులు వయసు మీరాయని, అవి వ్యవసాయానికి పనికి రాకుండా ఉండడంతో వ్యాపారులు కబేళాలకు తరలిస్తున్నారని తెలుస్తోంది. కాగా ఎద్దులను స్థానిక పశువైద్యాధికారికి అప్పగించారు. వాటిని పరీక్షించిన వైద్యులు వ్యవసాయానికి పనికి వస్తాయా? పనికిరావా? ధ్రువీకరించి వాటిని పనికి వస్తే గోశాలలకు, పనికిరాకపోతే కబేళాలకు పంపనున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

సీనియర్ పాత్రికేయుడు వీఎస్ఎన్ రాజు మృతి



కాజీపేట టౌన్: కాజీపేటకు చెందిన సీనియర్ పాత్రికేయుడు వీఎస్ఎన్ రాజు (87) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి పరిస్థితి విషమించి రహమత్‌నగర్‌లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.

రాజు ఆంధ్రప్రభ దినపత్రికలో పాత్రికేయుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. 1994లో ప్రెస్‌క్లబ్ తాత్కాలిక అధ్యక్షుడిగా, 2006లో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా పనిచేశారు. మృతుడికి భార్య రత్నావతి, కుమారుడు సుబ్రహ్మణ్యం, కుమార్తెలు కనక రత్నం, నాగమణి ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రాజు 1962లో కాజీపేటకు వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. రాజు భౌతికకాయానికి సోమవారం ఉదయం వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి దుంపల పవన్, జర్నలిస్టు సంఘాల నాయకులు దాసరి కృష్ణారెడ్డి, పీవీ కొండల్‌రావు, లెనిన్, వి.నారాయణరెడ్డి, శంకర్‌రావు శెండెసి, పెరుమాండ్ల వెంకట్, శివకుమార్, వెంకట్, విఠల్, దయాసాగర్‌తో పాటు కాజీపేట, మడికొండ ప్రాంతాలకు చెందిన విలేకరులు నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పలువురు నాయకులు కూడా రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాజీపేట చౌరస్తాలో స్థానిక విలేకరులు రాజు చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాజీపేట విద్యానగర్‌లోని శ్మశానవాటికలో రాజు అంత్యక్రియలను నిర్వహించారు.

కాళేశ్వరంలో వరుణయాగం

వర్షాలు సక్రమంగా కురవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ పూజలు



గోదావరికి పూజలు చేస్తున్న అర్చకులు , భక్తులు

కాళేశ్వరం(జయశంకర్ జిల్లా): వానలు సక్రమంగా కురవాలని, పంటలు పండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీముక్తీశ్వర స్వామి ఆలయంలో సోమవారం సహస్ర ఘటాభిషేకం, వరుణయాగాన్ని అర్చకులు, వేద పండితులు ఘనంగా నిర్వహించారు.

అంతకుముందు మంగళ వాయిద్యాలతో ఆలయం నుంచి త్రివేణి సంగమ గోదావరి వరకు వెళ్లి కలశాలతో నీటిని తీసుకొచ్చి స్వామి వారికి సహస్ర ఘటాలతో అభిషేకాలు నిర్వహించి వరుణయాగాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, జడ్పీటీసీ హసీనాబాను, ఎంపీపీ వసంత, సర్పంచ్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం అభివృద్ధిపై నేడు సీఎం సమీక్ష

శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై హైదరాబాద్‌లో మంగళవారం సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. గతేడాది కాళేశ్వరం ప్రాజెక్టు భూమిపూజ కోసం వచ్చినప్పుడు రూ.25కోట్లు మంజూరు చేయగా ఇటీవల పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి పనులను ఖరారు చేశారు. త్వరలో టెండర్లు నిర్వహించనుండడంతో సీఎం కేసీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్‌తోపాటు ఆలయ ఈవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొననున్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి

పోలీస్‌స్టేషన్‌లో ఇరువర్గాల ఫిర్యాదు

దాడిని ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు



ఉపాధ్యాయున్ని పరామర్శిస్తున్న ఎంఈవో

గణపురం(జయశంకర్ జిల్లా): జయశంకర్ జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోని హరిజన కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పుజారి సుదయ్యపై సోమవారం ఉదయం ఇదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు దాడిచేశారు. పాఠశాల సమీపంలో నివాసముంటున్న అలూరి మొగిలి కుమార్తె, అల్లుడు మట్టపు చూపుగా గణపురం వచ్చారు. గత శనివారం ఉదయం వీరి ఐదు సంవత్సరాల కూతురు పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లింది. ఈ సమయంలో పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడు సుదయ్య చిన్నారిని పలకరించి మాట్లాడాడు. అనంతరం ఆ చిన్నారిని ఇంటికి వెళ్లమని చెప్పాడు. ఈ విషయంపై చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పావను వేధించాడంటూ సోమవారం పాఠశాలకు వచ్చిన సుదయ్యపై ముకుమ్మడిగా దాడిచేశారు. ఈ సంఘటన విషయమై ఎవరి వాదనలు వారు వినిపిస్తున్నారు. అసలు సంఘటన వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కానున్నాయి. కాగా ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసు విచారణ ప్రారంభించారు. దాడిలో గాయపడిన ఉపాధ్యాయుడు సుదయ్యను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సుదయ్యను ఎంఈవో చిలువేరు సురేందర్ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. సంఘటనను వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఖండించాయి.

రూ.100, 50 నోట్ల రద్దు ప్రచారంలో నిజం లేదు

ఎస్‌బీఐ వరంగల్ ప్రధాన శాఖ చీఫ్ మేనేజర్ మురళి

గిర్మాజీపేట(వరంగల్): రూ.100, 50 కరెన్సీ నోట్లు సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు రద్దు అవుతాయంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని భారతీయ స్టేట్ బ్యాంక్ వరంగల్ ప్రధాన శాఖ ముఖ్య మేనేజర్ నందం మురళి చెప్పారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ ఆర్‌బీఐ నుంచి తమకు ఏలాంటి సమాచారంలేదన్నారు. పది రూపాయల నాణాలు చెల్లవంటూ ఇటీవల జరిగిన ప్రచారం తరహాలోనే ఈ ప్రచారం కావొచ్చని, ప్రజలు ఈ ప్రచారాన్ని నమ్మరాదని సూచించారు.



నీటితో నిండిన పంప్‌హౌజ్ ప్రదేశం

వర్షంతో కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు ఆటంకం

కాళేశ్వరం: వర్షంతో కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు ఆటంకం కలుగుతోంది. మూడు నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా ప్రాజెక్టు నడుస్తున్న కన్నెపల్లి, అన్నారం పంప్‌హౌజ్‌లోకి నీరు చేరడంతో ప్రాజెక్టు పనులకు ఆటంకం కలుగుతోంది. కాంట్రాక్టు సంస్థ అధికారులు నీటిని తోడేందుకు ప్రయత్నిస్తున్నారు.

వసతులను పరిశీలిస్తూ..
ప్రగతిపై ఆరా తీస్తూ...

కేయూలో న్యాక్ బృందం తొలిరోజు పర్యటన ◆ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన విభాగాల అధిపతులు
బృందానికి ఘన స్వాగతం పలికిన వీసీ సాయన్న ◆ నేడు, రేపు కొనసాగనున్న పర్యటన


ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న న్యాక్ బృందం


ఎన్‌సీసీ రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న ఎన్‌సీ గౌతం


క్యాంపస్‌లోని తెలుగు విభాగంలో వివరాలు సేకరిస్తున్న న్యాక్ బృందం

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్): నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని విద్యా ప్రమాణాల పరిశీలనకు శ్రీకారం చుట్టింది. మధ్య ప్రదేశ్‌లోని మహాత్మగాంధీ చిత్రకూట్ గ్రామోద్యోయ విశ్వ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతం నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం కేయూకు చేరుకుంది. వారికి కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న పరిపాలన భవనం వద్ద ఉదయం 10గంటలకు స్వాగతం పలికారు. బృందంలోని గౌతం సన్యాల్, కన్హయ్య అహుజ, ఏవీ సింగ్ మధ్నావత్, సీహెచ్‌పీ పాండే, సంజీవ్‌పురి, వైకే గుప్తాలకు వీసీ పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎన్‌సీసీ కేడెట్లు కవాతు నిర్వహించి వందనం సమర్పించారు.

అనంతరం పరిపాలన భవనంలో వీసీ సాయన్న న్యాక్ బృందానికి వర్సిటీ ప్రొఫైల్స్‌పై ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం న్యాక్ ప్రతినిధులు బృందాలుగా విడిపోయి క్యాంపస్‌లో పర్యటన ప్రారంభించారు. సోషల్ సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విభాగాలను ఒక బృందం, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం,సెరీకల్చర్, కామర్స్ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, తెలుగు, పొలిటికల్‌సైన్స్, స్టాటిస్టిక్స్ విభాగాలను రెండో బృందం, ఫార్మసీ, ఫిజిక్స్, మ్యాథ్స్, లైబ్రరీ, ఎకనమిక్స్, ఎడ్యుకేషన్, లైబ్రరీ సైన్స్ విభాగాలను మూడో బృందం సభ్యులు పరిశీలించారు. అలాగే మహిళా అధ్యయన కేంద్రం, ఫారిన్ రిలేషన్స్ ఆఫీస్, ఎన్‌ఎస్‌ఎస్, ఇండస్ట్రీ లింకేజీ విభాగం, యోగా సెంటర్, పరీక్షల విభాగాలను కూడా సందర్శించారు. డీన్ ప్రొఫెసర్ శ్రీనాథ్, సీనియర్ ప్రొఫెసర్లు సారంగపాణి, గోపికృష్ణ న్యాక్ బృందం వెన్నంటి వుండి అవసరమైన సమాచారం అందచేశారు.

పర్యటన ఇలా...

ఉన్నతాధికారులు రూపొందించిన షెడ్యూల్ ప్రకారం న్యాక్ బృందం పర్యటన సాగింది. బృందం సభ్యులు హిందీలో మాట్లాడుతుండడంతో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని ట్రాన్స్‌లేటర్‌గా ఏర్పాటు చేశారు. సైన్స్, ఆర్ట్స్, సోషల్ సైన్స్ డీన్‌లను కలుపుకుని ఆయా విభాగాలను సందర్శించారు. ఆయా విభాగాల హెడ్స్ తమ ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాక్ ప్రతినిధులు ల్యాబ్‌లు, తరగతి గదులు తిరిగి స్థితిగతులను చూశారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

మౌలిక సదుపాయాలపై దృష్టి..

క్యాంపస్‌లో ఆయా డిపార్టుమెంట్లకు చెందిన విభాగాధితులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన తర్వాత, విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి న్యాక్ బృందం నోట్ చేసుకుంది. విద్య, పరిశోధనలతో పాటు మౌలిక వసతులకు వర్సిటీలో ఏ విధమైన ప్రాధాన్యం ఉందనే విషయంపై పరిశీలన చేసింది. పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో చెప్పిన అంశాలను వర్సిటీ అధికారులు నివేదిక రూపంలో న్యాక్ బృందానికి అందచేశారు.

విదేశీ విద్యార్థుల కళ..

న్యాక్ బృందం పర్యటన వేళ కేయూ క్యాంపస్ విదేశీ విద్యార్థులతో కళకళలాడింది. పరిశోధనల కోసం సైన్స్ డిపార్టుమెంట్లకు వారు తరలిరావడంతో సందడి కనిపించింది. అన్ని డిపార్టుమెంట్‌లలో పూర్తి స్థాయిలో విద్యార్థులు, అధ్యాపకులు హాజరు కావడంతో క్యాంపస్ నూతన కళను సంతరించుకుంది.

పూర్వ విద్యార్థుల సమావేశం..

యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో భేటీ అయ్యారు. కామర్స్ విభాగం సెమినార్ హాల్‌లో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, పురప్రముఖులతో కుడా భేటీ అయ్యారు. మహబూబాబాద్ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్, బీఆర్ అంబేద్కర్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.సీతారామారావు, మాజీ సెనేట్ మెంబర్ బండా ప్రకాశ్, నవలా రచయిత అంపశయ్య నవీన్, రిటైర్డు ప్రొఫెసర్లు కాత్యాయని విద్మహే, డాక్టర్ రాంకిషన్, కాళేశ్వర్‌రావు, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి పర్యటన వివరాలు...

న్యాక్ బృందం పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం క్యాంపస్‌లోని కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, స్పోర్ట్స్ బోర్డు, అడ్మిషన్ల డైరెక్టరేట్, ఎస్సీ,ఎస్టీ సెల్, బీసీ సెల్, ఆరోగ్య కేంద్రంతోపాటు ప్రిన్సిపాల్ కార్యాలయం, ఇతర విభాగాలను సందర్శిస్తారు.

రేపు నివేదిక..

న్యాక్ ప్రతినిధులు సోమ, మంగళవారాల్లో తమ పరిశీలన ద్వారా సేకరించిన సమాచారాన్ని నివేదిక రూపంలో ఈ నెల 30న వెలువరించనున్నారు. అదే రోజు సాయంత్రం వీసీతో జరిగే సమావేశంలో ఈ రిపోర్టును అందజేస్తారు. వారు పేర్కొన్న అంశాల ఆధారంగా గ్రేడ్ కేటాయింపు జరుగుతుంది. వర్సిటీ అభివృద్ధి, నిధుల కేటాయింపు న్యాక్ ఇచ్చే గ్రేడ్‌పైనే ఆధార పడి ఉంటుంది. దీంతో ఎ ప్లస్ గ్రేడ్ దక్కేందుకు అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా శ్రమిస్తున్నారు.


న్యాక్ బృందం సభ్యులతో మాట్లాడుతున్న ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్

పరిశీలించిన అంశాలు ఇవే..

డిపార్టుమెంట్ల వారీగా ప్రొఫెసర్లు ఎందరు.. అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎందరు.. ఖాళీలు ఎన్ని.. కాంట్రాక్టు పద్ధతిలో ఎందరు పనిచేస్తున్నారు... ఇలా పలురకాల విషయాలను న్యాక్ ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. డిపార్టుమెంట్లు సాధించిన ప్రగతి ఏమిటి... పొందిన గ్రాంట్ ఎంత... రీసెర్చ్ ప్రాజెక్టులు ఎన్ని.. వచ్చిన డబ్బు ఎంత.. దేనికి ఖర్చు చేశారు.. ఖర్చు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయా.. అని ప్రశ్నించారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలు ఏమిటి... విద్యార్థుల అడ్మిషన్లలో స్త్రీ, పురుష నిష్పత్తి ఎంత అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

సైన్స్ గ్రూపులతో పాటు ఆర్ట్స్, సోషల్ సైన్స్ గ్రూపుల్లో సాప్ డిపార్టుమెంట్లు పొందిన గ్రాంటు ఎంత... ఏ విధంగా ఖర్చు చేశారు... అడ్వజయిరీ కమిటీ మీటింగ్‌లు నిర్వహించారా.... నిర్వహిస్తే ఎన్ని నెలల వ్యవధిలో నిర్వహించారు... నిధులను పద్ధతి ప్రకారం ఖర్చు చేశారా... అనే అంశాలపై దృష్టి కేంద్రీకరించారు. డిపార్టుమెంట్ల అధ్యాపకులు ప్రచురించిన పుస్తకాలు, రాసిన ఆర్టికల్స్‌పై సమాచారం సేకరించారు.



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

న్యాక్ పర్యటనను పురస్కరించుకొని సోమవారం రాత్రి యూనివర్సిటీ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ప్రదర్శించిన పేరిణి నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. న్యాక్ పీర్ కమిటీ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు.

ప్రజాస్వామ్యంలో మార్పు రావాలి

80 వేల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం..
జైలుశాఖ డైరెక్టర్ జనరల్ వీకే సింగ్


మాట్లాడుతున్న జైలుశాఖ డైరెక్టర్ జనరల్ వీకే.సింగ్

కృష్ణకాలనీ(జయశంకర్ జిల్లా): ప్రజాస్వామ్యంలో మార్పు వచ్చే దిశగా ప్రతీ ఒక్కరు తమ పద్ధతులు మార్చుకోవాలని జైలుశాఖ డైరెక్టర్ జనరల్ వీకే సింగ్ అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాలులో జిల్లా సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నిరక్షరాస్యుల సంఖ్య అధికంగా ఉందని, ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశం వెనుకంజలో ఉండటం బాధకరమన్నారు. ఇందుకు గాను ప్రతీ ఒక్కరు మననుంచే మార్పు రావాలని కోరుకుంటూ.. అందరు విద్యనభ్యసించేలా చర్యలు చేపట్టాలని, ప్రపంచంలోని 30 శాతం నిరక్షరాస్యుల్లో భారతదేశంవారే ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఆకలితో బాధపడేవారి శాతం ఎక్కువగా ఉందని, ప్రస్తుతం బంగ్లాదేశ్, నేపాల్, బూటన్, చివరకు పాకిస్తాన్ కంటే వెనుకంజలో భారతదేశం ఉందన్నారు. ప్రజల్లో మార్పు రాకుంటే గడిచిన 70 సంవత్సరాల్లో లేని అభివృద్ధి.. రాబోయే 70 సంవత్సరాల్లో కూడా చూడలేమని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మండల, గ్రామ కమిటీలు వేసుకొని ప్రజలంతా మార్పు దిశగా అడుగులేయాలని సూచించారు. గ్రామస్థాయిలోని సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించుకునేలా సమష్టిగా ఉండాలన్నారు.

తెలంగాణ జైలు బంగ్లాదేశ్ తదితర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేలా చేశామని, 1400 మంది సిబ్బందితో కలిసి.. కట్టుగా అభివృద్ధికి దోహదం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జైళ్లను సైనిక్ స్కూలుగా మార్చి.. వేలిముద్ర వేసే 80 వేల మందికి పైగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సిటిజన్ ఫోరం అధ్యక్షులు శ్యాంప్రసాద్, కమిటీ సభ్యులతో పాటు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట ధర్నా

బయ్యారం : నెట్‌వర్క్ ఇబ్బందులకు నిరసనగా సోమవారం బయ్యారం బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట సేవాలాల్ సేన, కాంగ్రెస్ నేతలు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా బయ్యారం మండలంలో బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ సరిగా పనిచేయక పోవడం, సిగ్నల్స్ సక్రమంగా అందక ఫోన్లకు అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రజలను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొన్న సేవాలాల్ సేన, కాంగ్రెస్ నేతలు సోమవారం ధర్నా చేసి కార్యాలయానికి తాళం వేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన, కాంగ్రెస్ నాయకులు రవినాయక్, సుధాకర్ నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఉత్తమ్ మర్ధేధర్మ్

గార్ల: జైన మతస్తుల పవిత్ర పర్వదిన వేడుకైన దస్ లక్షణ్ పర్వ్ పండుగ రెండవ రోజు ప్రత్యేక పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జైన మందిరంలో వేకువ జామునుంచే జైన భగవానుడికి క్షీరాభిషేకం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో మూడో రోజున ఉత్తమ్ మారధే ధర్మ్, ఆర్జే ధర్మ్ నిర్వహించారు. తమలో అహంకారం, ఈర్ష్యా, ద్వేషాలు దరి చేరుకుండా చూడాలని జైన భగవానుడిని వేడుకోవడం మూడో రోజు పూజల ప్రత్యేకత. దానిలో భాగంగా జైన మతస్థులు స్త్రీ, పురుషులు వయో భేదం లేకుండా సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే పది రోజుల వేడుకల్లో కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. ప్రత్యేక పూజల్లో మహేందర్ జైన్, చాంద్‌మాల్ మహావీర్‌జైన్, అశోక్ జైన్, విమల్ కుమార్ జైన్, నతీన్ కుమార్ జైన్, పదమ్ కుమార్ జైన్, వినోద్ జైన్, విపుల్ జైన్, ప్రవీన్ జైన్, ఇందిరా జైన్, శోభా జైన్ పాల్గొన్నారు.



గార్లలో జైన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జైనులు

డోర్నకల్‌లో..

డోర్నకల్: డోర్నకల్‌లో జైన్ మార్వాడీలు అత్యంత పవిత్రంగా నిర్వహించే దస్ లక్ష్మణ్ వేడుకల్లో సోమవారం ఉత్తమ్ మర్ధేధర్మ్ (అహంకారాన్ని విడనాడాలని) ను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ బజారులోని ఆదినాధ్ భగవాన్ మందిరంలో జైన్ మార్వాడీలు ప్రత్యేక పూజలు, భక్తిగీతాలను ఆలపించారు. కార్యక్రమంలో కాల కిషోర్ కుమార్‌జైన్, మహేందర్‌కుమార్‌జైన్, రమేష్ కుమార్ జైన్, సునిల్‌ప్యాట్నీ, రాకేష్‌జైన్, యశోధ జైన్, కలతిలోక్‌చంద్ జైన్, పదం జైన్ పాల్గొన్నారు.

‘ రెడ్యాను విమర్శించే స్థాయి రాంచంద్రునాయక్‌కు లేదు’

కురవి: డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకుడు జాటోత్ రాంచంద్రునాయక్‌కు లేదని కురవి లింగ్యా తండా టీఆర్ఎస్ నాయకులు అన్నారు. కురవిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్డు సభ్యుడు ఇస్లావత్ రాములు, బాదావత్ రఘు, రామకృష్ణ, సంతూ, జగిత్యాలు మాట్లాడుతూ ఆదివారం తండాకు వచ్చిన రాంచంద్రు నాయక్ తండాలు అభివృద్ధి చెందలేదని, నీళ్ల ఆగిన లింగ్యా తండా రోడ్డుపై ఫోటో దిగి విమర్శలు చేయడం తగదని అన్నారు. నిజానికి ఎమ్మెల్యే రెడ్యా లింగ్యా తండా రోడ్డుకు రూ.55 లక్షతో బీటీ, రూ.15 లక్షలతో సీసీ, రూ.5 లక్షలతో గుడికి వెళ్లేందుకు నిధులు కేటాయించారని పేర్కొన్నారు. నిజాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం మానుకోవాలనారు.



కురవిలో విలేకరులతో మాట్లాడుతున్న లింగ్యాతండా టీఆర్ఎస్ నాయకులు

‘శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి’



వినాయకుడికి పూజలు చేస్తున్న సీఐ

డోర్నకల్ : డోర్నకల్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో శాంతి యుతంగా జరుపుకోవాలని సీఐ రాజయ్య తెలిపారు. డోర్నకల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద సోమవారం సీఐ ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

‘నరేంద్రబాబు ఆశయ సాధనకు కృషి చేయాలి’

బయ్యారం : దివంగత టీడీపీ నేత నరేంద్రబాబు ఆశయ సాధనకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. పూర్వ ఖమ్మం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ అకాల మరణం గావించిన నరేంద్రబాబు 9వ వర్ధంతిని ఆ పార్టీ నేతలు సోమవారం బయ్యారంలో జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు తాత గణేష్, కొల్ల హరినాధ్‌బాబు, బాబురావు, శ్రీహరి పాటు నేంద్రబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

‘ఎన్డీపై నిర్బంధాలు అప్రజాస్వామికం’

బయ్యారం : నిత్యం ప్రజా సమస్యలపై శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ పార్టీపై ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగించడం అప్రజాస్వామికమని ఆ పార్టీ జిల్లా నాయకులు జగ్గన్న, నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎన్డీ పార్టీపై ప్రభుత్వం చేపడుతున్న నిర్భందాలను నిరసిస్తూ సోమవారం బయ్యారంలో నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రంగయ్య, బిక్షం, కవిత, మురళి, సత్యం, రాకేష్, మధు పాల్గొన్నారు.



బయ్యారంలో ఎన్డీ నేతల బైక్ ర్యాలీ

‘ నేరడ మోడల్ స్కూల్‌లో ఖాళీలు’

కురవి: కురవి మండలం నేరడ మోడల్ స్కూల్ 6వతరగతిలో 18 ఖాళీలున్నాయని ప్రిన్సిపాల్ అమరావతి సోమవారం తెలిపారు. మోడల్ స్కూల్‌లో 6వతరగతిలో చేరే విద్యార్థులు ఈనెల 30లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

‘దళితుల సమస్యలు పరిష్కరించాలి’

కొత్తగూడ : ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే దళితుల సమస్యలను పరిష్కరించాలని ఏజెన్సీ దళితుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల గట్టయ్య డిమాండ్ చేశారు. కొత్తగూడలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత దళితుల భూమిని రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాల్య నర్సయ్య, నేతకాని కుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చెన్నూరి మహేందర్, జిమ్మిడి సర్ధార్, జనగాం భద్రయ్య, మాజీ ఎంపీటీసీ రాజం నర్సయ్య పాల్గొన్నారు.

రాంమోహన్ మృతికి సంతాపం

బయ్యారం : వికలాంగుల సంక్షేమ సంఘం నేత కొమ్మరాజుల రాంమోహన్ మృతికి ఆ సంఘం రాష్ట్ర కమిటీ, వికలాంగులు సంతాపం వ్యక్తం చేశారు ఆ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, హరిబాబులతో పాటు వెంకటేశ్, మల్లికార్జున్, సహదేవుడు, రాంబాబుతో పాటు పలువురు వికలాంగులు సంతాపం వ్యక్తం చేశారు.

నంద్యాల గెలుపుపై టీడీపీ శ్రేణుల హర్షం

గార్ల: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ కార్యకర్తలు గార్లలో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. తొలుత సెంటర్‌లో బాణాసంచాలు కాల్చి కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంచారు. అనంతరం టీడీపీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. 2019 ఎన్నికలకు నంద్యాల ఎన్నికలు నాందీ పలికాయని పట్టణ కమిటి అధ్యక్షుడు పిడమర్తి రమేష్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబును అభినందిస్తు సమావేశంలో తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎం దశరథ్, ఎం శివాజీ, కత్తి సత్యం, శేఖర్, వినోద, సంపసాల మాధవి, ఎస్ నారాయణ, బిచ్చు పాల్గొన్నారు.

డోర్నకల్ గ్రీవెన్స్‌కు 5 దరఖాస్తులు

డోర్నకల్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో మొత్తం ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రీవెన్స్‌లో ఎంపీడీవో చలపతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుణ, అటవీ శాఖ బాధ్యులు కుమారస్వామి, వెలుగు ఏపీఎం శంకర్, ఈజీఎస్ ఏపీఎం మాధవి, ఐసీడీఎస్ సూపర్ వైజర్, సాక్షర భారతి మండల కోఆర్డినేటర్, ఈవోపీఆర్డీ, పీహెచ్‌సీ సిబ్బంది మాత్రమే హాజరయ్యారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

డోర్నకల్‌లో జరిగిన గ్రీవెన్స్‌కు హాజరు కానటువంటి అధికారులకు కలెక్టర్ ప్రీతి మీనా మెమోలు జారీ చేసి వివరణ ఇవ్వాలని హెచ్చరించినప్పటికి అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు. డోర్నకల్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌కు వ్యవసాయాధికారి గొర్రె పద్మజ, ట్రాన్స్‌కో ఏఈ, ఎంఈవో మధులత, పీఆర్‌ఏఈ జమ్కిలాల్, పశు వైద్యాధికారి సురేష్ కుమార్, ఎస్సారెస్పీ ఏఈలు మాత్రం హాజరు కాలేదు. గ్రీవెన్స్‌కు హాజరు కానటువంటి అధికారులపై కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

‘ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి’

కురవి: సీపీఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీసీపీఎస్ఈఏ జిల్లా కార్యదర్శి గుండ్ల విజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించబోయే సీపీఎస్ ఉద్యోగుల ధర్నా వాల్‌పోస్టర్‌ను సోమవారం కురవిలో తహసీల్దార్ జన్ను సంజీవ, డీటీ శేషగిరిస్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఫిరోజ్, జి.రాజేష్, ఎ.సురేష్, సదయ్య, రహమాన్, సుగుణాకర్, రవీందర్, గౌసియా, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, కొమురయ్య పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్)ను వెంటనే రద్దు చేయాలని డోర్నకల్ ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ కన్వీనర్ జె. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ ఒకటిన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై.సాయిబాబా, రామయ్య, పరంజ్యోతి, మాధవరావు పాల్గొన్నారు.

పెంచిన పెట్రో డిజిల్ ధరలు తగ్గించాలి’

కురవి: ఇటీవల కాలంలో పెంచిన పెట్రో, డిజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని పీవైఎల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి సామ పాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవి మండలం బంచరాయితండాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆరుసార్లు పెట్రోల్, డిజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. సమావేశంలో హాప్లా, లచ్చిరాం, కేస్లి, రూప్లా, హర్జ్య, లింగ్యానాయక్, దేవి పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి’

గార్ల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని ఎన్డీ డివిజన్ నాయకుడు జీ సక్రు పిలుపు నిచ్చారు. సోమవారం గార్లలో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల పేరుతో పేదలపై మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. సమావేశంలో ఎన్డీ మండల నాయకులు ఎస్ మనోహర్, కే వీరభద్రం, సీహెచ్ గణేష్, యాదగిరి, మంగీలాల్ పాల్గొన్నారు.

పింఛన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కొత్తగూడ : కొత్తగూడలో సోమవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని కోరుతూ రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, టీసీపీఎస్ఈఏ సంఘాల నాయకులు వీరస్వామి, సాంబయ్య, లక్ష్మయ్య, సురేందర్, భాస్కర్, కిసిందర్, శ్రీనివాస్, పొట్టయ్య, వెంకటేశ్వర్లు, సారంగపాణి పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

బయ్యారం : ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కాకి భిక్షం నేతృత్వంలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బూమ ముధాకర్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, ఉపాధ్యక్షుడిగా కట్ల భద్రయ్య, కోశాధికారిగా కాకి శ్రీనులతో పాటు మరి కొంత మంది కార్యవర్గ సభ్యులు దివాకర్, రమేస్, యాదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గంగరబోయిన నాగరాజు, ప్రధాన కార్యదర్శి చాపల వెంకన్న తదితరుల పాల్గొన్నారు.



విశ్వ క్రీడా వేదికపై భారత్ పేరు వినిపించేలా చేసిన ఘనాపాటి.. దశాబ్దాల క్రితమే ఒలింపిక్ క్రీడల్లో దేశానికి ఒకటి కాదు.. రెండు కాదు.. వరుసగా మూడుసార్లు పసిడి పతకాలు పండించిన సిసలైన విజేత.. ఆయన తర్వాత ఇప్పటివరకు ఒలింపిక్స్‌లో దేశానికి ఒక్క పతకం కూడా దక్కలేదు. అందుకే పెద్దలంటారు.. "కొందరు చిరస్థాయిగా నిలిచిపోతారు.. వారి స్థానాలను ఎవరూ భర్తీ చేయలేరని". దేశం, వేషం, భాష తేడా లేకుండా క్రీడాభిమానులందరి మదిదోచిన హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి నేడే. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జాతీయ క్రీడ హాకీకి ఆదరణ కొరవడిన వైనంపై కథనమిది.



హాకీ ఆడుతున్న ఏసీపీ నాగరాజు (ఫైల్)

జాతీయ క్రీడ జాడేది?

- ఆదరణకు నోచుకోని హాకీ
- పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాకీకి గతమెంతో ఘనం
- జేఎన్‌ఎస్‌లో కానరాని హాకీ కోర్టు
- హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతికి ఏర్పాట్లు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

❑ వరంగల్ అర్బన్ స్పోర్ట్స్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాకీ క్రీడకు ఆదరణ కరువైంది. దీని గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. జిల్లా క్రీడా ప్రాధికారిక మండలి(డీఎస్‌ఏ) సైతం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దీనితో జిల్లాలోని హాకీ క్రీడాకారులు నిరాశ,నిస్పృహల్లో కూరుకుపోతున్నారు. కోచ్‌లను కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఇది క్రమంగా కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన వరంగల్‌లో హాకీకి పూర్వవైభవం రావాలంటే ప్రభుత్వం చొరవచూపాలి. పాఠశాల స్థాయి నుంచి జాతీయ క్రీడపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి హాకీ శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేయాలి. వీటిలో శిక్షణ పొందే వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలి.

ఆ ఒక్కటీ మరిచారు..


- హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జెఎన్‌ఎస్)లో అన్ని క్రీడలకు కోర్టులున్నాయి కానీ హాకీకే లేదు. జెఎన్‌ఎస్‌లో క్రికెట్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, టెన్నిస్ తదితర క్రీడలకు విడివిడిగా కోర్టులను ఏర్పాటు చేశారు. వీటికి కోచ్‌లు కూడా ఉన్నారు. ఎవరికి వారు తమ కోర్టులను అన్ని సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేసుకుంటున్నారు.
- కానీ హాకీ విషయంలోనే ఎవరూ పట్టించుకోవడం లేదు. అసలు ఈ క్రీడ అనేది ఒకటి ఉన్నదన్న విషయాన్నే డీఎస్‌ఏ అధికారులు, కోచ్‌లు పూర్తిగా మరిచిపోయారు. హాకీ క్రీడ పట్ల అభిమానం ఉన్నవాళ్ళు శిక్షణ పొందడానికి అవసరైన సౌకర్యాలు ఏ మాత్రం జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో లేవు. అసలు కోర్టే లేకపోవడంతో క్రీడాకారులు హాకీని పట్టించుకోవడం మానేసారు.
- జేఎన్‌ఎస్‌లోనే కాకుండా కాకతీయ విశ్వవిద్యాలయం, కేఎంసీ, నిట్ తదితర విద్యా సంస్థల్లోనూ హాకీ కోర్టులు లేవు.

2005కు ముందు..

జేఎన్‌ఎస్‌లో 2005 సంవత్సరానికి ముందు హాకీ కోర్టు ఉండేది. అప్పట్లో క్రీడాకారులకు ఇది శిక్షణా కేంద్రంగా బాసిల్లింది. అనేక మంది క్రీడాకారులు ఈ కోర్టులోనే శిక్షణ తీసుకొని జాతీ స్థాయి పోటీల్లో రాణించారు. పలు పథకాలను సాధించారు. జిల్లాకు చెందిన పలువురు జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను సైతం పొందారు. ప్రస్తుతం ఏసీపీగా పని చేస్తున్న నాగరాజు వీరిలో ఉన్నారు. హాకీ క్రీడాకారిణి డాక్టర్ బబిత స్పోర్ట్స్ కోటాలోనే కేఎంసీలో ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందారు. ఇంకొందరు ఎస్ఐలుగా ఉద్యోగాల్లో చేరారు.



హాకీ స్టిక్స్ కొనేవారు లేరు



వరంగల్‌లో హాకీకి ఆదరణ పూర్తి తగ్గిపోయింది. ఇప్పుడు హాకీ స్టిక్స్ కొనే వారే లేకుండాపోయారు. ఇది వరకు మా షాపులో ఏటా 500ల నుంచి 1000 స్టిక్‌ల వరకు అమ్మకం చేసేది. హాకీ స్టిక్స్‌కు మంచి డిమాండ్ ఉండేది. ఇప్పుడు సంవత్సరానికి ఒక్కటి కూడా కొనేవారే లేకుండా పోయారు.

- పులి అనిల్, అనిల్ స్పోర్ట్స్ షాపు యజమాని

హాకీని విస్మరించడం దురదృష్టకరం



1979 నుంచి నేను హాకీని ఆడాను. 1992లో నేషనల్స్‌లో ఆడాను. అప్పట్లో మా ప్రాక్టీస్ అంతా జేఎన్‌ఎస్‌లోని జరిగేది. హాకీ క్రీడాకరులతో గ్రౌండ్ అంతా కళకళలాడుతూ కనిపించేది. ఇప్పుడు ఆ ప్రాభవమే లేదు. 2011లో జనగామలో డీఎస్‌పీగా పని చేసినప్పుడు వరంగల్‌లో హాకీ కోర్టు ఏర్పాటు కోసం ఎంతో ప్రయత్నించాను. హాకీ కోర్టు ఏర్పాటు కోసం అప్పటి కలెక్టర్ రాహుల్ బొజ్జా హామీ ఇచ్చారు. ఈ దిశగా ప్రయత్నం జరిగినా పూర్తిగా కార్యరూపం దాల్చలేకపోయింది.

- కె.నాగరాజు, ఏసీపీ, జాతీయ హాకీ క్రీడాకారుడు

హాకీని బతికించేందుకు శ్రమిస్తున్నాం



హాకీ క్రీడను బతికించుకునేందుకు శ్రమిస్తున్నాము. ఈ క్రీడను ప్రోత్సహించేందుకు మా వంతుగా వరంగల్ హాకీ అసోసియేషన్ ద్వారా కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. డీఎస్‌ఏ పక్షాన ఇప్పటి వరకు హాకీ కోచ్ లేడు. రాహుల్ బొజ్జా కలెక్టర్‌గా ఉన్నప్పుడు నన్ను హాకీ కోచ్‌గా నియమించినా డీఎస్‌ఏ అధికారులు ఇప్పటి వరకు జాయిన్ చేసుకోలేదు.

- ఎండీ హుస్సేన్, హాకీ కోచ్, మామునూరు

పూర్వవైభవాన్ని తీసుకురావాలి



వరంగల్‌లో హాకీకి పూర్వవైభవాన్ని తిరిగి తీసుకురావాలి. ఇందుకు అధికారులు, క్రీడా సంఘాలు పూనుకోవాలి. టోర్నమెంట్స్ కూడా అడపాదడపా జరుగుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ సహకారం ఉండాలి.

- ప్రభాకర్ రెడ్డి, కేఎంసీ ఫిజికల్ డైరెక్టర్

రైతు సమన్వయ కమిటీలు వస్తున్నాయ్..



గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. వచ్చే నెల 9లోగా వీటి ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. వచ్చేనెల 15 నుంచి మళ్లీ రైతు సర్వే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం జీవోను జారీ చేసింది. రైతులందరిని ఒకే వేదికపైకి తీసుకురావాలనే యత్నాల్లో ప్రభుత్వం నిమగ్నమైంది. ఇందుకు సమన్వయ సమితుల ఏర్పాటు దోహదపడుతుందని సర్కారు భావిస్తోంది.

- వచ్చే నెల 9 నాటికి ఏర్పాటు ప్రక్రియ పూర్తి
- నాలుగు అంచెలుగా సమితులు
- నామినేటెడ్ పద్ధతిలో సభ్యుల నియామకం
- ఎంపిక బాధ్యతలు మంత్రులకు అప్పగింత
- వచ్చేనెల 15 నుంచి మళ్లీ రైతు సర్వే

❑ హన్మకొండ, ఆంధ్రజ్యోతి

రైతుల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వం వాటి ఫలాలు రైతులందరికి చేరేలా చూడడంలో ఈ సమన్వయ సమితులు కృషి చేస్తాయి. సమన్వయ సమితులను నామినేషన్ పద్ధతి ద్వారా నియమిస్తారు. ఈ సమితులు నాలుగంచెలుగా ఉంటాయి. గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతు సమన్వయ సమితుల్లో 24 మంది చొప్పున సభ్యులు ఉంటారు. రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితిలో మాత్రం 42 మందికి చోటు లభిస్తుంది. ప్రతీ సమితికి ఒక కో ఆర్డినేటర్ కూడా ఉంటారు. ఈయనను కూడా నామినేషన్ పద్ధతి ద్వారానే నియమిస్తారు. రైతుల సంక్షేమం, వారి అభ్యున్నతికి, పంటలకు గిట్టుబాటు ధర దక్కేట్లు చూడడానికి రూ.500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ఈ నియామకాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

స్థానికులకే ప్రాధాన్యం..

- స్థానికంగా నివసిస్తూ పట్టాదారులైన రైతులనే సమితుల్లో సభ్యులుగా తీసుకుంటారు. మొత్తం సభ్యుల్లో ఒకటింట మూడో వంతు మహిళలు ఉండేలా చూస్తారు.
- సమితులకు రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ శాఖ నోడల్ విభాగంగా ఉంటుంది.
- వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.
- జిల్లా స్థాయిలో కలెక్టర్లు నోడల్ అధికారులుగా ఉంటారు.
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారు.

నామినేట్ బాధ్యతలు వీరికే..

- **వరంగల్ అర్బన్, రూరల్, జనగామ :** ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- **జయశంకర్, మహబూబాబాద్ :** రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి అజ్మీరా చందూలాల్

మరోసారి రైతుల వివరాల సేకరణ..

గ్రామాలవారిగా రైతుల జాబితాలను తయారు చేయడానికి మరో సారి రైతు సర్వేను నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే నెల 15 నుంచి డిసెంబర్ 15 వరకు నెల రోజుల పాటు ఈ సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయశాఖ అధికారుల సహకారంతో రెవెన్యూ ఉద్యోగులు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో పర్యటిస్తారు.

రేపు కడియం సమీక్ష

గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర రైతు సమన్వయ సమితుల ఏర్పాటుపై రేపు(ఈనెల 30న) ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. హన్మకొండ నక్కలగుట్టలోని నందనగార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు జరిగే సమీక్షా సమావేశంలో అయిదు జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, రెవెన్యూశాఖ, నీటిపారుదల, ప్రజారోగ్య శాఖ అధికారులు పాల్గొంటారు. ఇదే సమావేశంలో మిషన్ భగీరథ పనులపైనా సమీక్ష జరుపుతారు.

మహాజాతరపై నిర్లక్ష్యం

మేడారం మహాజాతర.... గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్కసారలమ్మను దర్శించుకునేందుకు కోట్లాది మంది భక్తులు మేడారం బాట పట్టనున్నారు. మరో ఐదు నెలల్లో జాతర జరగబోతుంటే ఏర్పాట్లు మాత్రం ఇంకా మొదలు కాలేదు. గిరిజన శాఖ మంత్రి ప్రాతినిధ్యంలోని ఈ జాతరకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయింపులు కాకపోవడం సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. జాతర సమీపిస్తున్న నిధుల కేటాయింపులో ప్రభుత్వం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే...



- మరో ఐదు నెలల్లో మేడారం మహాజాతర
- ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరకు నిధులు కరువు
- అభివృద్ధి పనులపై దృష్టిసారించని ప్రభుత్వం
- రూ.150 కోట్ల అంచనాలతో పంపిన ప్రతిపాదనల తిరస్కరణ
- రూ.100 కోట్ల అంచనాలతో మరోసారి ప్రతిపాదనలు
- సాక్షాత్తూ గిరిజన శాఖ మంత్రి ఇలాఖాపై చిన్నచూపు



❑ ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

మేడారం జాతర 2018 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనుంది. ఇందుకు ఇంకా ఏర్పాట్లు మొదలు కాలేదు. మరో ఐదు నెలల్లో జాతర జరగబోతుంటే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంపై భక్తుల్లో విస్మయం వ్యక్తమవుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారిగా మేడారం మహాజాతర జరగబోతోంది. దీంతో ఈ జాతరను వైభంగా నిర్వహించేందుకు అధికారులు గత 8 నెలల నుంచే కసరత్తు చేపట్టారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఇప్పటికే పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు చేపట్టారు. 2016లో మేడారం జాతర సందర్భంగా చేపట్టిన పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆ జాతరలో రూ.183 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తే అప్పుడు రూ.101.83కోట్లను కేటాయించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం మేడారం మహాజాతర కోసం గత మార్చి నెలలో రూ.152 కోట్లతో జాతరలో చేపట్టబోయే పనులపై అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించారు. అయితే ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు తిరస్కరించింది. దీంతో

సమీక్షించడంతోనే సరిపెట్టారు..

మరోసారి అధికారులు అంచనాలు కుదిస్తూ జూన్ 15వ తేదీన రూ.100కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. జూన్ 29న మంత్రి చందూలాల్ సమక్షంలో వివిధ శాఖల కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం రూ.100కోట్లతో చేసిన ప్రతిపాదనలకు సూచన ప్రాయంగా ప్రభుత్వం అంగీకరించినట్లు ప్రకటించారు. ఇది జరిగి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం మంజూరు చేయకపోవడం గమనార్హం.

ఎక్కడి పనులు అక్కడే...

ఈసారి జాతరకు సుమారు కోటి మందికిపైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సుమారు 10వేల మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితోపాటు 4వేల మంది పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని, అలాగే జాతరలో సీసీ కెమెరాలు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అంతేకాకుండా జాతర ప్రాంగణం, జాతర జరిగే చుట్టూ పది కిలోమీటర్ల వరకు తాగునీటి సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జాతరకు వచ్చే రహదారులన్నీ మరమ్మతులు చేపట్టేందుకు నిధుల కోసం ప్రతిపాదనలు చేశారు.. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ జీవో ఇవ్వలేదు. అభివృద్ధి పనులకు టెండర్ల ఆహ్వానం, కాంట్రాక్టర్ల నియామకం, పనుల పూర్తికి లక్ష్యాల నిర్దేశం, నాణ్యతా పరిశీలన ఇదంతా సవ్యంగా జరగాలంటే ముందస్తుగా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

పునరావాస కల్పనలో.. రూరల్ జిగేల్



రాజుపేటలో గువ్వ భాగ్యమ్మకు గేదెలను అందిస్తున్న ఎక్సైజ్ అధికారులు

నాటుసారా తయారీ, విక్రయాలు మానేసినవారికి అండగా నిలవడంలో భేష్

జీఈపీఆర్‌ఎస్ పథకం అమలులో సత్ఫలితాలు సాధిస్తున్న జిల్లా

❑ పరకాల (వరంగల్ రూరల్ జిల్లా)

నాటుసారా తయారీ, అమ్మకాలు మానేసిన వారికి పునరావాసం కల్పించే విషయంలో వరంగల్ రూరల్ జిల్లా సత్ఫలితాలు సాధిస్తూ రాష్ట్రం దృష్టిని ఆకట్టుకుంటోంది. నాటుసారా తయారీ మానేసిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందంజలో ఉంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఈపీఆర్ఎస్(గుడుంబా ప్రభావిత వ్యక్తుల పునరావాస పథకం) అమలులో భేష్ అనిపించుకుంటోంది 'రూరల్'.

జీఈపీఆర్ఎస్ పథకంలో భాగంగా గుడుంబా తయారీ, అమ్మకాలు మానేసిన వారిని గుర్తించి ఒక్కొక్కరికి రూ.2లక్షలు కేటాయిస్తారు. ఇందులో వందశాతం సబ్సిడీ ఇస్తారు. అంటే ఇచ్చే రుణం మొత్తంలో ఒక్కరూపాయి కూడా తిరిగి కట్టాల్సిన అవసరం లేదు. అందుకే ప్రభుత్వానికి సంబంధించిన ఇతర సంక్షేమ పథకాల్లాగే జీఈపీఆర్ఎస్‌నకు కూడా రోజూ వందలాది దరఖాస్తులు ఎక్సైజ్ స్టేషన్లలో అందుతున్నాయి. రూరల్ జిల్లాకు మంజూరైన 122 యూనిట్లలో అన్నీ లబ్ధిదారులకు కేటాయించడం విశేషం. దీంతో చాలామేరకు గుడుంబా అమ్మకాలు, తయారీ కంటికి కనిపించకుండా పోయింది.

122/2000...

రూరల్ జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్లకు 2వేల మందికిపైగా గుడుంబా తయారీ, అమ్మకాలు మానేశామంటూ దరఖాస్తులు సమర్పించారు. వారిలో అర్హులైన 122 మందిని అధికారులు గుర్తించారు. జనవరి 2015 నుంచి సెప్టెంబర్ 2016 వరకు గుడుంబాను తరలిస్తూ, అమ్మకాలు జరుపుతూ కేసులు నమోదైన వారిని అర్హులుగా గుర్తించి, యూనిట్లు అందించారు. రుణంతో కొందరు గేదెలు కొని పాడిరంగంపై దృష్టిసారించగా, ఇంకొందరు గొర్రెల పెంపకాన్ని ఎంపిక చేసుకున్నారు. మరికొందరు ఆటోలు నడుపుతూ ఉపాధి పొందుతుండగా, పలువురు మొబైల్ షాపులు ఏర్పాటు చేసుకున్నారు.

యూనిట్ల కేటాయింపు జరిగిందిలా..

- రూరల్ జిల్లాకు 122యూనిట్లకు గాను రూ. 24.4 కోట్లను అందించి వంద శాతం సబ్సిడీ అందిస్తున్నారు.
- నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్లకు గానూ 36 మంది ఎస్టీలకు, 42 మంది బీసీలకు, 44 మంది ఎస్సీలకు కేటాయించారు.
- కేటాయించిన వాటిలో ఆటోలు 46 యూనిట్లు, గొర్రెలు 39 యూనిట్లు, గేదెలు 35యూనిట్లు, సెల్‌ఫోన్‌షాపులు 2 యూనిట్లు ఉన్నాయి.
- నర్సంపేటకు 21 యూనిట్ల ఆటోలు, 20 యూనిట్లు గేదెలు, 13 యూనిట్ల గొర్రెలు, వర్ధన్నపేటకు 13 యూనిట్ల ఆటోలు, 11 గొర్రెల యూనిట్లు, 5 గేదెల యూనిట్లు, 2 సెల్‌ఫోన్ యూనిట్లు, పరకాలకుగాను 12 ఆటో యూనిట్లు, 15 గొర్రెల యూనిట్లు, 10 గేదెల యూనిట్లను అందించారు.
- గొర్రెల యూనిట్‌లో ప్రతి యూనిట్‌కు 31గొర్రెలు ఉంటాయి. గేదెల యూనిట్‌లో 3 గేదెలను అందిస్తారు.

ఉన్నతాధికారుల సహకారంతో..



రూరల్ జిల్లా అధికారుల సహకారంతో జిల్లాలో పూర్తి స్థాయిలో గుడుంబా తయారీని నిలువరించేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలతో గుడుంబా తయారీ మానేసినవారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తున్నాం.

- జగన్నాథరావు, పరకాల ఎక్సైజ్ సీఐ

జీవితంపై భరోసా వచ్చింది



ప్రభుత్వం అందించిన చేయూతతో జీవితంపై భరోసా వచ్చింది. గతంలో పూట గడవాలంటే గుడుంబా అమ్మక తప్పలేదు. జైలుకు వెళ్లినా, మళ్లీ బయటికొచ్చి గుడుంబా అమ్మేదాన్ని. ప్రభుత్వం 31 గొర్రెలను అందించింది. ఇక వాటిని సాదుకుంటూ ఉపాధి పొందుతాను.

- కె.సరోజన, పరకాల, లబ్ధిదారురాలు


రోడ్డున పడ్డ బతుకులను కాపాడారు



గుంట భూమి లేక చేసేందుకు పని లేక గుడుంబా అమ్మేవాళ్లం. కుటుంబ పోషణ కోసం గుడుంబాను అమ్మక తప్పలేదు. ప్రభుత్వ డబ్బులతో అధికారులు ఆటోను అందించారు. రోడ్డున పడిన మా బతుకులను కాపాడారు.

- దుప్పటి పుష్ప, పరకాల

ఈ సాయం మరువలేం



గుడుంబా తయారీ మానేసిన వారికి ఈ తరహాలో ఇప్పటిదాకా ఏ ప్రభుత్వం కూడా సాయం చేయలేదు. ఈరోజు మేం నాలుగు మెతుకులు తింటున్నామంటే ప్రభుత్వం అందించిన సాయం వల్లే.

- ఆంబోతు హరిత, గీసుకొండ

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
